


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 23 ఏప్రిల్ 2026 | వెల : 4/-

## ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్ మే 1 నుంచే అమల్లోకి

- ఐటీ శాఖ పరిధిలో డిజిటల్ రూపంలో కార్యకలాపాలు
- ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణ, గుర్తింపు దీని బాధ్యతే
- వినోద గేమ్‌ల రిజిస్ట్రేషన్ ఆప్షనల్ మాత్రమే
- ఈ-స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఐటీశాఖ

# మళ్లీ కొత్త కమిషన్ నియామకం?

- లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్న ప్రభుత్వం
- ప్రభుత్వం ముందు రెండు ఆప్షన్స్ ఉన్నాయని లీగల్ టీమ్ చెబుతోంది
- మొదటిది సుప్రీంకోర్టుకు వెళ్లడం లేదా రెండోది కొత్త కమిషన్‌ను నియమించడం
- కేబినెట్ సమావేశం తర్వాత నిర్ణయం తీసుకుని ఆ మేరకు ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకల ఆరోపణలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును హైకోర్టు నిలిపివేయడంతో తదుపరి ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం లీగల్ ఒపీనియన్ తీసుకుంటోంది. ప్రభుత్వం ముందు రెండు ఆప్షన్స్ ఉన్నాయని లీగల్ టీమ్ చెబుతోంది. మొదటిది సుప్రీంకోర్టుకు వెళ్లడం లేదా రెండోది కొత్త కమిషన్‌ను నియమించడం. ఈ విషయంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. కోర్టు తీర్పుపై రేపు కేబినెట్‌లో - మిగతా3లో



## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం

- రాజకీయ వ్యూహంగా దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు
- మంత్రి పొన్నం
- వారు ఉద్యోగ రీత్యా,విద్యా,వైద్య అవసరాలకు ప్రయాణం చేస్తున్నారు
- ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది.



## మల్లికార్జున ఖర్గేకు ఈసీ నోటీసులు

- ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం
- తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం
- ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్‌తో కూడిన కేంద్ర మంత్రుల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తి



## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్

- దిగ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగాం
- అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయి



## భారత్ వస్తున్న నౌకపై ఇరాన్ దాడి

- హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తత
- ఈ నౌక ఇండియాకు వస్తున్నప్పటికీ, అది ఇండియా నౌక కాదు.
- ఈ మూడు నౌకల్లో ఒకటి పనామాకు చెందిన ఎంఎస్‌సీ ఫ్రాన్సెసా కాగా, రెండోది లైబీరియాకు చెందిన ఎపామినోడోస్ అనే నౌక. మూడో నౌక గ్రీక్‌కు చెందిన యుఫోరియా



## బంగాల్‌లో కాంగ్రెస్ ఖాతా తెరవదు

- మమత ఎంత ప్రయత్నించినా బంగాల్‌లో బాబ్రీ మసీద్ నిర్మించనివ్వం
- అసోంలోనూ దానికి ఘోర ఓటమి తప్పదు
- "నేడు బంగాల్ మొత్తం సిండికేట్‌తో అల్లాడిపోతోంది.
- మే 5వ తేదీ తర్వాత, ఈ సిండికేట్ సభ్యులు బంగాల్ వదలి పారిపోతారు."

## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం పటాపంచలు




- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నిజం నిలకడ మీద తెలుతుందనే నానుడిని ఈ తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించింది
- సంవత్సరం కరువు ఉంది అనగానే కాళేశ్వరమే కల్పతరువని గ్రహించిన రేవంత్ రెడ్డి మేడిగడ్డకు పరుగులు పెట్టారు.

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన ఘోరాతి, ఘోరమైన గోబెల్స్ ప్రచారం హైకోర్టు తీర్పుతో పటాపంచలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిజం నిలకడ మీద తేలుతుందనే నానుడిని ఈ తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. ఈ తీర్పునిచ్చిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన - మిగతా3లో

## కేసీఆర్, హరీష్‌కు భారీ ఊరట

- రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవద్దు
- కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదు
- ఇదే సమయంలో కమిషన్ నియామకం చట్టబద్ధమే



## ఆ సూత్రం ప్రతి నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలి

- 'దేశంపై పౌరులకు, అలాగే ప్రపంచానికి కూడా ఎన్నో గొప్ప అంచనాలు'
- ప్రజా సేవ చేసేవారు జీవితాంతం నేర్చుకునే తత్వానికి ఉదాహరణలుగా నిలవాలి
- దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా సివిల్ సర్వెంట్లకు ప్రధాని మోదీ లేఖలు

# బస్సులు డిపోలకే పరిమితం

- సమ్మె కొనసాగిస్తున్న ఆర్టీసీ కార్మికులు
- ప్రయాణికుల తీవ్ర అవస్థలు
- ఆర్టీసీ సమ్మె వల్ల తెలంగాణ వ్యాప్తంగా ప్రయాణికుల అవస్థలు
- 1000 బస్సులను అద్దె, ఔట్ సోర్సింగ్ విధానంలో సిద్ధం చేసిన అధికారులు
- పొరుగు సేవల పద్ధతిలో నడపేటట్లుగా నిర్ణయం
- కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పరిష్కరించకుంటే మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతామని ఆర్టీసీ ఐకాస నేతలు స్పష్టం



హైదరాబాద్


రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె దిగారు. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచి కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో డిపోల్లోనే ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు పలుచోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించగా మరికొన్ని చోట్ల ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ అద్దె బస్సులు నడుపింది. చాలా ప్రాంతాల్లో మగవారి నుంచి టికెట్ తీసుకోకుండా బస్సుల్లో ఎక్కించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు రోడ్డు ఎక్కలేదు. సీనియర్ ఐఏఎస్‌ల కమిటీతో ఆర్‌టీసీ జేఏసీ జరిపిన చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. బస్సులు నిలిపేసి అన్ని డిపోల ముందు నిరసన చేపట్టారు. సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ జేఏసీ నాయకులు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు - మిగతా3లో

# ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్- మే 1 నుంచే అమల్లోకి

ఆన్‌లైన్ గేమింగ్ చట్టం, నియంత్రణ సంస్థ, ఇతర నిబంధనలు ఈ ఏడాది మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ – 2025లోని నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా అనే నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. దీని ఛైర్‌పర్సన్‌గా కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ అదనపు కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ సంస్థలో సభ్యులుగా కేంద్ర హోంశాఖ, ఆర్థిక సేవల విభాగం, సమాచార ప్రసార శాఖ, యువజన, క్రీడా వ్యవహారాల శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శులు ఉంటారు. ఈమేరకు వివరాలతో బుధవారం రోజు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

**కేంద్రం నోటిఫికేషన్‌లోని కీలక అంశాలివీ**

ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఓజీఏఐ) అనేది కేంద్ర ఐటీ శాఖ పరిధిలో పూర్తిగా డిజిటల్ రూపంలో కార్యకలాపాలను నిర్వహించనుంది. ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణ, గుర్తింపు, గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటుతో ముడిపడిన నిబంధనలనూ ఇందులో ప్రస్తావించారు. వినోదం కోసం ఆడే సాధారణ గేమ్‌లకు (డబ్బుతో సంబంధం లేనివి) రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ఒకవేళ గేమ్ డెవలపర్లు తమది మనీ గేమ్ కాదనే అధికారిక ధ్రువీకరణ పొందాలనుకుంటే స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బహుమతుల ఆశతో ప్లేయర్లు ఫీజు లేదా డిపాజిట్‌ను చెల్లించి ఆడే గేమ్స్‌ను 'ప్రమోషన్ అండ్




రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్' నిషేధించింది. ఈ తరహా గేమ్స్‌ను కూడా రిజిస్టర్ చేయరు. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ ప్రకారం, ఈ–స్పోర్ట్స్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఒక గేమ్ అనుమతించని సోషల్ గేమా లేదా నిషేధించిన మనీ గేమా అనేది 3 నిర్దిష్ట పరిస్థితుల్లో మాత్రమే ఓజీఏఐ పర్యవేక్షించి, నిర్ణయిస్తుంది. సుమోటోగా విచారణ జరిపి, ఏదైనా గేమ్‌ను ఈ–స్పోర్ట్స్ కేటగిరీ కోసం గుర్తించే క్రమంలో, కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం మాత్రమే గేమ్ గుర్తింపుపై నిర్దిష్ట పర్యవేక్షణ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏవైనా నిర్దిష్ట కేటగిరీల సోషల్ గేమ్స్ వివరాలను నోటిఫై చేసే అవకాశాలు ఉంటాయి. అలాంటప్పుడు ఆయా గేమ్స్ గుర్తింపును ఓజీఏఐ పర్యవేక్షిస్తుంది. డేటా నిలుపుదలపై ఆదేశాలను జారీ చేసే అధికారాలూ దీనికి ఉంటాయి.

**వీలైనంత ఈజీగా నిబంధనలు**

"ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఓజీఏఐ) నిబంధనలను వీలైనంత ఈజీగా ఉంచేందుకు మేం ప్రయత్నించాం. వినోదం కోసం ఆడే గేమ్స్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవడం అనేది ఆప్షనల్ మాత్రమే. వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోమని మేం చెప్పట్లేదు. గేమ్స్ ఆడే వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశాలను కూడా ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్‌లో స్పష్టంగా నిర్వచించాం. ఈ చట్టం రియల్ మనీ గేమ్‌లను బ్యాన్ చేసింది. ఇక ఇదే సమయంలో ఈ–స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లను ప్రమోట్ చేసింది. ఈ చట్టంపై 2025 అక్టోబరులో పరిశ్రమల వర్గాల నుంచి కేంద్ర ఐటీశాఖకు 2,500 సలహాలు, సూచనలు అందాయి" అని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ తెలిపారు.

**ఈ–స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతుంది?**

ఈ–స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ కోసం గేమ్ డెవలపర్లు, నిర్వాహకులు ఓజీఏఐ ఏర్పాటు చేసిన అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. గేమ్‌కు సంబంధించిన మెకానిక్స్, సాఫ్ట్‌వేర్ కోడ్ సారాంశం, అది కేవలం నైపుణ్యం ఆధారిత గేమ్ అని నిరూపించే పత్రాలను సమర్పించాలి. కంపెనీ యజమానులు, డైరెక్టర్ల గుర్తింపు పత్రాలను కూడా తప్పనిసరిగా ఇవ్వాలి. ఈ గేమ్ ఛాన్స్ (అదృష్టం)పై కాకుండా ప్లేయర్ నైపుణ్యంపై మాత్రమే ఆధారపడి ఉందని అథారిటీ నిర్ధారిస్తుంది. ప్లేయర్ల నుంచి పందేలు, బెట్టింగ్ వేయించుకోవడం లేదు అనేది సైతం ధ్రువీకరిస్తారు. గేమ్ సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ఐటీ శాఖ నిపుణులు పరీక్షించి, అందులో మాల్‌వేర్ లేదా డేటా ఉల్లంఘనలు ఉన్నాయా లేవా అనేది తెలుసుకుంటారు.

# బంగాల్‌లో కాంగ్రెస్ ఖాతా తెరవదు

మమతా దీదీ ఎంత ప్రయత్నించినప్పటికీ, బంగాల్‌లో బాబ్రీ మసీదును నిర్మించనివ్వమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. బంగాల్‌లో ప్రస్తుతం సిండికేట్ రాజ్ నడుస్తోందని, అవినీతి తాండవిస్తోందని, శాంతి భద్రతలు క్షీణించాయంటూ బుధవారం విమర్శల వర్షం కురిపించారు. బంగాల్?లో మే 23న మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తర 24 పరగణా జిల్లాలోని దమ్‌దమ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో అమిత్? షా మాట్లాడుతూ టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.

"నేడు బంగాల్ మొత్తం సిండికేట్‌తో అల్లాడిపోతోంది. మీరు సిమెంట్, ఇటుకలు, ఇసుక ఇలా ఏది కొనాలన్నా సిండికేట్‌కు డబ్బులు చెల్లించాలి. కానీ దమ్‌దమ్ ప్రజలారా, నా వాగ్దానాన్ని గుర్తుంచుకోండి. మే 5వ తేదీ తర్వాత, ఈ సిండికేట్ సభ్యులు బంగాల్ వదలి పారిపోతారు."

రాష్ట్రంలో పారిశ్రామిక పతనానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అమిత్ షా ఆరోపించారు. "దీదీ వల్ల పరిశ్రమలు వెళ్లిపోయాయి. కానీ బీజేపీ వల్ల ఈ సిండికేట్? గూండాలు బంగాల్ నుంచి పారిపోతారు" అని అమిత్? షా అన్నారు. "హుమాయూన్? కబీర్ పేరు చెప్పి మమతా బెనర్జీ బాబ్రీ మసీదు నిర్మించాలని అనుకుంటున్నారు. చింతించకండి. నేను స్పష్టంగా చెబుతున్నాను. మమతా దీదీ, మీరు ఎంత ప్రయత్నించినా బీజేపీ బంగాల్?లో బాబ్రీ మసీదును నిర్మించనివ్వదు" అని అమిత్? షా స్పష్టం చేశారు.

**ఏ గూండా మహిళల వైపు కన్నెత్తి చూడకుండా చేస్తా!**

మహిళా భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 'ఆర్‌జీ కర్



మెడికల్ కాలేజ్, దుర్గాపుర్ మెడికల్ కాలేజ్, సౌత్ కోల్‌కతా లా కాలేజ్ వంటి సంస్థల్లో జరిగిన ఘటనలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణ స్థితిలో ఉన్నాయో చూపిస్తున్నాయని' అమిత్ షా విమర్శించారు.

"మమతా బెనర్జీ ప్రభుత్వ హయాంలో బంగాల్ ఆడబిడ్డలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయింది. రాత్రిపూట మహిళలు బయటకు రావడంపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. అయితే మే 5 తర్వాత ఒక చిన్నారి తన స్కూటర్?పై బయటకు వెళ్లినా, ఏ గూండా కూడా ఆమె వైపు కన్నెత్తి చూడలేదని నేను వాగ్దానం చేస్తున్నాను" అని అమిత్? షా హామీ ఇచ్చారు.

బంగాల్?కు ఇదొక కొత్త ఆరంభమని, రాష్ట్ర సాంస్కృతిక, రాజకీయ వారసత్వమైన 'సోనార్ బంగ్లా' కలను సాకారం చేసేందుకు బీజేపీ కృషి చేస్తుందని షా చెప్పారు. 'బంగాల్ ఆడబిడ్డలను భయం నుంచి విముక్తి చేసేందుకు మేము కృషి చేస్తాం. 29వ తేదీన మీరందరూ ఓటు వేయాలి. చొరబాటుదారులు లేని బంగాల్‌ను సృష్టించాలి' అని ఓటర్లకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

**కాంగ్రెస్ ఖాతా తెరవదు!**

మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా అమిత్? షా తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద ఓటమి తప్పదని పేర్కొన్నారు.

"తమిళనాడు, పుదుచ్చేరిల్లో వారు (కాంగ్రెస్?) రెండంకెల సంఖ్య కూడా దాటరని రాహుల్ గాంధీకి చెప్పాలని అనుకుంటున్నాను. బంగాల్‌లో అయితే వాళ్లు కనీసం ఖాతా కూడా తెరవలేకపోవచ్చు. అసోంలో కాంగ్రెస్ అత్యంత ఘోరమైన ఓటమిని చవిచూస్తుంది. మమతా దీదీ మీరు అదే కాంగ్రెస్‌తో కలిసి కూర్చున్నారు. మీ పరిస్థితి కూడా అధ్వాన్నంగా మారనుంది."

**మొదటి దశ ఎన్నికల ప్రచారానికి తెర**

బంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటికి రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్? 23న 152 స్థానాలకు గాను మొదటి దశ పోలింగ్ జరగనుంది. రెండో దశలో మిగిలిన 142 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు మే 4న చేస్తారు. కాగా, వరుసగా నాలుగోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ చూస్తుం డగా, గత ఎన్నికల్లో 77 స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# రక్త పరీక్షలు లేకుండానే కిడ్నీ వ్యాధుల గుర్తింపు

**రోగి శ్వాసతోనే వ్యాధి నిర్ధరణ**

**ప్రారంభ దశలోనే సమస్య గుర్తింపు**

**ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో కోల్‌కతా మెడికల్ కాలేజ్?కు ప్రశంసలు**


నేటి ఆధునిక యుగంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ) చేస్తున్న పనులు అన్నీ ఇన్నీ కావు. ప్రతిరంగాల్లోనూ ఏఐ వినియోగం భారీగా పెరుగుతోంది. వైద్యరంగంలో కృత్రిమ మేధ క్రమంగా విస్తరిస్తోంది. సాధారణంగా రోగికి ఉన్న సమస్యను గుర్తించేందుకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి సంబంధిత సమస్యపై ఓ నిర్ధరణకు వస్తారు వైద్యులు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండానే కోల్‌కతా మెడికల్? కాలేజీ ఓ వినూత్న పరికరాన్ని అభివృద్ధి చేసింది. దాని ద్వారా ఎలాంటి వైద్య పరీక్షలు లేకుండానే, కేవలం రోగి శ్వాస ద్వారా కిడ్నీ ఆరోగ్య పరిస్థితిని నిర్ధరించే అవకాశం కలిగింది.

**ఈ పరికరం ఎలా పనిచేస్తుంది?**

ఈ అత్యాధునిక పరికరాన్ని కృత్రిమ మేధస్సు సహాయంతో తయారు చేశారు. రోగి ఊపిరిలోని 'వోలటైల్ ఆర్గానిక్ కంపౌండ్స్' అనే రసాయనాలను గుర్తించడం ద్వారా కిడ్నీ పనితీరును అంచనా వేస్తుంది. ముఖ్యంగా అమోనియా, డైమెథిలమైన్, ట్రైమెథిలమైన్ వంటి నైట్రోజన్ వ్యర్థ పదార్థాలు శ్వాస ద్వారా బయటకు వస్తాయి. వీటి స్థాయిలను విశ్లేషించి కిడ్నీ పరిస్థితిని అంచనా వేసేందుకు సాయపడుతుంది.

**సమస్యను సులభంగా గుర్తించే పరికరం!**

వైద్య నిపుణుల ప్రకారం, కిడ్నీలు సరిగా పనిచేయకపోతే శరీరంలో యూరియా వంటి వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి నోటి బాక్టీరియాతో కలిసినప్పుడు అమోనియాగా మారి ఊపిరిలో ప్రత్యేకమైన దుర్వాసనను కలిగిస్తాయి. ఇది మూత్ర వాసనను తలపించే విధంగా ఉంటుంది. అలాగే డైమిథిలమైన్, ట్రైమిథిలమైన్ వంటి సమ్మేళనాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఈ మార్పులను ఈ పరికరం కచ్చితంగా గుర్తిస్తుంది. అంతేకాదు, ఈ విధానం ద్వారా కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చునని, చికిత్సను ముందుగానే ప్రారంభించవచ్చునని నెఫ్రాలజీ విభాగాధిపతి సౌగత దాస్‌గుప్తా తెలిపారు. ఫలితంగా రోగులకు వచ్చే సమస్యలు తగ్గడమే కాకుండా వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.




**ఐఐటీ ఖరగపూర్ సహకారంతో అభివృద్ధి!**

ఈ ప్రాజెక్ట్‌ను ఐఐటీ ఖరగపూర్ సహకారంతో అభివృద్ధి చేశారు. ఆ సంస్థకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు తరుణ్‌కాంతి భట్టాచార్య, శ్యామల్ దాస్ మండల్ ఈ పరిశోధనకు ముఖ్య పాత్ర పోషించారు. వైద్య శాస్త్రం, ఆధునిక సాంకేతికతల సమ్మేళనంగా ఈ పరికరం రూపొందింది. ఇప్పటివరకు సుమారు 50 మంది రోగుల ఊపిరి నమూనాలను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ పరీక్షల ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు వెల్లడించారు. దీంతో వైద్య రంగంలో ఈ సాంకేతికతపై ఆసక్తి పెరిగింది.

అంతేకాదు, ఈ విజయం జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఇటీవలే దిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు సదస్సులో కూడా ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఈ సరికొత్త సాంకేతికత బంగాల్? ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక చర్యగా నిలిచింది. దీని ద్వారా మూత్రపిండాల వ్యాధుల నిర్ధారణలో సమూల మార్పులు తీసుకురాగలదని నిపుణులు భావిస్తున్నారు.

కొద్దిరోజుల క్రితం, ఐఐటీ కాన్పూర్ శాస్త్రవేత్తలు ాా× సాంకేతికత ఆధారంగా కృత్రిమ చేయిను రూపొందించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్‌లోని ఇన్‌క్యూబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌లో దాన్ని అభివృద్ధి చేశారు. స్టార్టప్ లైఫ్ అండ్ లింబ్ దాన్ని తయారు చేసింది. అయితే, నూతన ఆవిష్కరణ ద్వారా చేతిని కోల్పోయిన వారికి కొత్త ఆశలు చిగురించాయి. స్టార్టప్ ప్రతినిధి దివ్యాంశీ శర్మ వివరాల ప్రకారం, ఈ కృత్రిమ చేయిని రెండు ప్రధాన వేరియంట్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. అందులో మొదటిది బయో గ్లాస్ వేరియంట్. ఈ మోడల్‌లో మొత్తం 12 రకాల వైవిధ్యాలు ఉన్నాయి. సాధారణ మనిషి చేతి కదలికల మాదిరిగా ఆ ఆర్టిఫిషియల్ హ్యాండ్ పనిచేస్తుంది. అంటే చేతిని వివిధ దిశల్లో తిప్పడం, వస్తువులను పట్టుకోవడం, రోజువారీ పనులు చేయడం వంటి పనులు సులభంగా చేయవచ్చునని తెలిపారు. యూజర్ అవసరాలకు అనుగుణంగా కదలికలను నియంత్రించగలగడం దీని ప్రత్యేకత అని చెప్పారు. దీంతో వాడే వ్యక్తికి సహజమైన అనుభూతి కలిగేలా డిజైన్ చేశారు.

## ఆ సూత్రం ప్రతి నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలి

'నాగరికదేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రం ప్రతి ప్రభుత్వ నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ప్రభుత్వం తన సామర్థ్యం మేరకు ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాలన కరుణ, దయల ఆధారంగా సాగాలని, ప్రజా సేవ చేసేవారు జీవితాంతం నేర్చుకునే తత్వానికి ఉదాహరణలుగా నిలవాలని అన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా సివిల్ సర్వెంట్లకు ప్రధాని మోదీ లేఖలు రాశారు. పౌర సేవల దినోత్సవానికి ఒక రోజు ముందు ఏప్రిల్ 20న రాసిన ఈ లేఖలను హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, ఒడియా, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, పంజాబీ, అస్సామీ, మలయాళం, తెలుగు, తమిళం భాషల్లో విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అంతటా ఈ సందేశం విస్తృతంగా చేరేలా చర్యలు తీసుకున్నారు. 21వ శతాబ్దం గొప్ప సవాళ్లతో పాటు అపారమైన అవకాశాలకు కూడా వేదికగా నిలుస్తోందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతిరోజూ పోకడలు మారుతున్నాయని, కొత్త సాంకేతికతలు ఆవిర్భవిస్తున్నాయని, నూతన ఆవిష్కరణలు నిరంతరం జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశంపై పౌరులకు, అలాగే ప్రపంచానికి కూడా ఎన్నో గొప్ప అంచనాలు ఉన్నాయని తెలిపారు.

"ఈ చారిత్రక కాలాన్ని అత్యుత్తమ రీతిలో సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ సేవలు, పని సంస్కృతి తీర్చిదిద్దటం చాలా ముఖ్యం. ఈ దిశగా 'ఐ+ూు కర్మయోగి' వంటి వేదికలను ఉపయోగించుకుంటూ, నేర్చుకోవడాన్ని జీవితకాల అలవాటుగా మలచుకోవడం ఎంతో అవసరం. భారత్ మరింత ఉన్నతంగా ఎదగడం కోసం, మీరు మిమ్మల్ని మీరు మరింత మెరుగుపరుచుకునే మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వ్యక్తిగత ఎదుగుదలకు, మన వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను. కొత్త విషయాలను కనుగొనడం జీవితంలోని అత్యుత్తమ విషయాల్లో ఒకటి. ఆ అన్వేషణా స్ఫూర్తిని ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలి. ఈ సూత్రంతోనే మేము మిషన్ కర్మయోగిని ప్రారంభించాము. ఒకవైపు ఇది శిక్షణతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవడానికి సాయపడుతుంది. కానీ, అదే సమయంలో ఒక ప్రభుత్వం తన సామర్థ్యానికి తగ్గట్టుగా పౌరులకు సేవ చేయాలి. పరిపాలన కరుణపై ఆధారపడి ఉండాలి. ప్రజా సేవ చేసేవారు జీవితకాల అభ్యాసానికి అత్యుత్తమ ఉదాహరణలుగా నిలవాలి. మన ప్రయత్నాల వేగం, స్థాయి, దిశ, తీవ్రత ఈ దార్శనికత ద్వారా నిర్దేశించాలి. ప్రతి నిర్ణయానికి 'నాగరిక్‌దేవో భవ' సూత్రం కేంద్రంగా ఉండాలి. సాంకేతికతకు సిద్ధమవ్వడం, మన సంప్రదాయాలను అర్థం చేసుకోవడం, పౌర కేంద్రిత దృక్పథంతో స్పష్టమైన ఫలితాలను సాధించడం ఈ మూడు సాధన సప్తాహ్ లక్ష్యాలు." వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ఏప్రిల్ 2–8 నిర్వహించిన సాధన సప్తాహ్?లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి రూపొందించిన వ్యవస్థీకృత సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐ+ూు కర్మయోగి వేదిక ద్వారా ప్రభుత్వ అధికారులు విస్తృతంగా పాల్గొన్నారు. ఇందులో 46 లక్షల మందికి పైగా అభ్యాసకులు 3.1 కోట్లకు పైగా కోర్సులను పూర్తి చేశారు. వారిలో సుమారు 33.4 లక్షల మంది అభ్యాసకులు నాలుగు గంటలకు పైగా నేర్చుకోవడం ఆనందంగా ఉందని ప్రధానమంత్రి అన్నారు. కాగా వీరందరికి ప్రధానమంత్రి ప్రశంసా పత్రాలను కూడా జారీ చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న సివిల్ సర్వీసెస్ దినోత్సవం జరుపుకొంటారు. 1947లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గుర్తుగా నిర్వహిస్తారు.

## మల్లికార్జున ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. తాజాగా ఎన్నికల సంఘం కూడా దీనిని తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. తమిళనాడు, బంగాల్ (తొలిదశ)లో పోలింగ్‌కు ఒకరోజు ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు మల్లికార్జున ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్?తో కూడిన కేంద్ర మంత్రుల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు, జాతీయ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇది కేవలం ప్రధానిని మాత్రమే కాకుండా కోట్లాది మంది ప్రజల తీర్పును అవమానించడమే అని మండిపడ్డారు. తమిళనాడు, బంగాల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రధానిపై వ్యక్తిగతంగా విద్వేషం వెళ్లగక్కుతోందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలు దేశ గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రుల అభ్యర్థనను పరిగణంలోకి తీసుకున్న ఈసీ, మల్లికార్జున ఖర్గేకు నోటీసులు జారీ చేసింది.

## భారత్ వస్తున్న నౌకపై ఇరాన్ దాడి..

హోర్ముజ్ జలసంధి వద్ద వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ కాల్పులకు గురైన మూడు నౌకల్లో ఒకటి భారత్‌కు వస్తున్న నౌక కూడా ఉంది. ఈ నౌక ఇండియాకు వస్తున్నప్పటికీ, అది ఇండియా నౌక కాదు. ఈ నౌకలపై కాల్పులు జరపడంతోపాటు, వాటిని ఐఆర్‌జీసీ (ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్) స్వాధీనం చేసుకుంది. ఈ మూడు నౌకల్లో ఒకటి పనామాకు చెందిన ఎంఎస్‌సీ ఫ్రాన్సెసా కాగా, రెండోది లైబీరియాకు చెందిన ఎపామినోడోస్ అనే నౌక. మూడో నౌక గ్రీక్‌కు చెందిన యుఫోరియా. ఇందులో ఎపామినోడోస్ అనే నౌక దుబాయ్ నుంచి ఇండియాలోని గుజరాత్, ముంద్రా పోర్టుకు వస్తున్నట్లు మ్యారిటైమ్ ట్రాఫిక్ డాటా ద్వారా తెలుస్తోంది. తాజాగా నౌకలపై ఇరాన్ దాడి చేయడంతో హోర్ముజ్ జలసంధి వద్ద మరింత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత వారం ఇండియా నౌకపై ఐఆర్‌జీసీ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇండియా.. ఇరాన్ రాయబారికి నోటీసులు జారీ చేసింది. ఇటీవల రెండు ఇరాన్ నౌకల్ని గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. బదులుగా ఇరాన్.. ఈ నౌకలపై దాడి చేసి, వాటిని తమ అధీనంలోకి తీసుకుంది. ఒకవైపు కాల్పుల విరమణకు అమెరికా అంగీకరించినప్పటికీ, ఇరాన్ మాత్రం అంగీకరించడం లేదు. అమెరికాతో శాంతి చర్చలకు కూడా ఇరాన్ విముఖత చూపుతోంది. మరోవైపు 'దేశ్ గరిమ' అనే భారత నౌక ముంబై తీరానికి చేరుకుంది. ఇందులో 31 మంది సిబ్బంది ఉన్నారు. అలాగే, భారీ స్థాయిలో ముడి చమురు ఉంది. ఈ నౌక హోర్ముజ్ నుంచి ఈ నెల 18న బయల్దేరింది. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హోర్ముజ్ జలసంధి నుంచి ఇండియా చేరుకున్న పదో భారత నౌక ఇది.

## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ఇవాళ్టితో ముగిసింది. అయినా ఇస్లామాబాద్ వేదికగా రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధం వీడలేదు. ఏప్రిల్ 8న కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరికొన్ని రోజులు పొడిగించుకోనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ పెద్దగా పట్టించుకోవడంలేదు. హర్మూజ్‌లో తమ నౌకలపై అమెరికా దిగ్బంధనాన్ని తొలగిస్తేనే తాము చర్చలకు వస్తామని తెగేసి చెప్పింది. ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో రెండోవిడత చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్నారు. అయితే హర్మూజ్‌లో తమ నౌకలపై కొనసాగుతోన్న దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేయాలని షరతు విధించారు. తమ నౌకలను దిగ్బంధించడంతో.. అమెరికా కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిందని ఇరావానీ అన్నారు. దిగ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగామని, అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయని ఇరావానీ అన్నారు. దిగ్బంధనం తొలగించిన వెంటనే.. ఇస్లామాబాద్‌లో చర్చలు ప్రారంభమవుతాయన్నారు. అమెరికా చర్చలు కాకుండా యుద్ధం చేయాలని అనుకుంటే అందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధం

**హైదరాబాద్ :** ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రజా శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ లో రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు అందులో 40 లక్షల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. వారు ఉద్యోగ రీత్యా,విద్యా,వైద్య అవసరాలకు ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. మిగిలిన మూడు అంశాలపై చర్చిస్తున్నాం.. మేము రాగానే వేసిన మొట్ట మొదటి కమిటీ సీనియర్ ఐఏఎస్ లతో వేశాం. అధికారుల కమిటీ తో ఐదు గంటలపైగా చర్చిస్తుండగానే సమ్మెకు పోతున్నామని మధ్యలో వెళ్లిపోవడం ఇది కుట్ర లో భాగమేనని అన్నారు. ఇటీవల జగిత్యాల సభలో మహా లక్ష్మి ప్రయాణం కేసీఆర్ అవహేళన గా మాట్లాడారు. వెంటనే ఆర్టీసీ పై కుట్రలో భాగంగానే గతంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా ఉన్న హరీష్ రావు సమ్మె పై కార్మికులను ప్రోత్సహించారు. మహా లక్ష్మి పథకాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలో లేరు ఆర్టీసీ డిమాండ్స్ పై చర్చిస్తున్నాని అధికారులు చెప్పారు. అయిన వినకూడనే ఎవరితో ఫోన్ లో మాట్లాడి సమ్మె కి వెళ్ళారు. ఆర్టీసీ కార్మికులకు 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాం..1134 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చాం. రాష్ట్ర రవాణా శాఖ పక్షాన పని భారం లేకుండా కార్మిక చట్టాలు లోపలే చేశాం. గతంలో 12 గంటలు వాహనం నడపడం వల్ల మరునాడు హాఫ్ ఉండేది..వాళ్ళు ఎలా అంటే అలా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మేమే పని భారం లేకుండా చేయాలని చూసు_న్నాం. మేము శ్రమ దోపిడి చేయదలచుకోలేదు. విలీనం, యూనియన్ ల అంశాలపై ప్రభుత్వం పరిగణన లో ఉంది. ప్రభుత్వం నెలకి ఆర్టీసీకి 300 కోట్ల,అవసరమైనప్పుడు 400 కోట్లు ఎంత అవసరం ఉంటే అంత ఇస్తుంది. ఆర్టీసీ లో సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి 250 మందికి పైగా ఉద్యోగాలు ఇస్తున్నాం. పేద ప్రజల లైఫ్ లైన్ ఆర్టీసీ..ఆర్టీసీ నిర్వీర్యం చేసే కుట్రలు చేయద్దు. పేద ప్రజల రవాణా వ్యవస్థ బాగుండాలి,పని చేస్తున్న 40 వేల కుటుంబాల ఉద్యోగుల



బాగుండాలి నిరసనలు చెప్పే వారు బస్ డిపో లు చేసుకోండి.. ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు. మేము ఏర్పడిన తరువాత మొదటి కమిటీ వేశాం మేము కమిటీ కి 4 వారాల సమయం అడిగాం. ప్రభుత్వం తో కూర్చొని మాట్లాడాల్సిన అంశాలు. నాయకత్వం వహించిన వారు రిటైర్డ్ అయిన వారు,ఉద్యోగాలు చేయని వారు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించింది.. ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఎండీ కి ప్రిన్సిపల్ సెక్రటరీ కి తెలియకుండా ఆదరభదార గా విలీనం అంశాన్ని తెచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరకు రండి కూర్చొని మాట్లాడడం. మహా లక్ష్మి పథకం నచ్చినంత మాత్రాన మీరు ఆర్టీసీ పై కుట్రలు చేస్తున్నారు. రాజకీయ వ్యూహంగా దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేద ప్రజల ప్రయాణానికి సంబంధించి ఉద్యోగులకు నాయకత్వం వహిస్తున్న వారు సంస్థ పరిరక్షణ దృశ్య,ప్రయోజన దృశ్య సమ్మె విరమించాలి. అధికారులు ఆర్టీసీ కార్మికులు సమ్మె కి పోతున్నారని ఊహించలేదు. డిప్యూటీ సీఎం చెన్నై లో ఉండడం వల్ల మాట్లాడలేకపోయం. డిపో వారిగా సమీక్ష చేసి పని ఒత్తిడి ఉన్న దగ్గర తగ్గించేందుకు సిద్ధం. మేము కింది స్థాయి నుండి వచ్చాం.. ఆర్టీసీ కుటుంబాల తో 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అనేక సార్లు ఇంటరాక్ట్ అయ్యారు. ఉద్యోగస్థులు అక్కా చెల్లెలు,అన్న దమ్ములు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి. 29 అంశాలపై వెంటనే మేము టేబుల్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం..ఇప్పటికిప్పుడు పరిష్కరిం చడానికి సిద్ధంగా ఉన్నాం ఆర్థిక పరమైన అంశాలను కూడా ప్రభుత్వం భారం మోయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. విలీనం, సంఘాల ఏర్పాటు, పీఆర్సీ కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుంది మూడు సాంకేతిక అంశాలపై కమిటి రిపోర్ట్ అందిస్తుంది. అధికారుల సంప్రదింపులు కొనసాగుతుండగానే కమిటీ లోని వికాస్ రాజ్, దాన కిషోర్, సందీప్ కుమార్ సుల్తానియ మీా అంశాలపై సానుకూల దృకృథంతో ఉండేవారు.ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నాం పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నాం.సమ్మె దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంగత ప్రభుత్వం యూనియన్ లను రద్దు చేసినప్పుడు ఎందుకు అడగలేదు. ఈవీ బస్సులు 2018 లో స్టార్ట్ అయ్యాయి అది కేంద్ర ప్రభుత్వ స్కీమ్..ముఖ్యమంత్రి లేఖ రాశారు. ఈవీ బస్సుల కారణంగా ఒక్క ఆర్టిసి ఉద్యోగి నీ కూడా తొలగించం. దేశ వ్యాప్తంగా 14 వేల బస్సులు ఇస్తుండగా తెలంగాణ కి 2 వేల బస్సులు ఇస్తున్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ బస్సులు తీసుకొస్తున్నారు. ఆర్టీసీ అనేక సంస్కరణలు తీసుకొస్తుంది. బేషరతుగా సమ్మె విరమించండి మీా సమస్యలు పరిష్కారం చేయడానికి సిద్ధం ఉన్నాం. ప్రతిపక్ష పార్టీకి కావాల్సింది దోపిడీ. మేము వచ్చిన తర్వాత 2800 బస్సులు కొనుగోలు చేశాం. 2017 పీఆర్సీ ఇచ్చాం.. 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాం. సర్వీసు నుండి శాశ్వతంగా రిమూవ్ అయిన వారికి 250 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మూడు సంవత్సరాల పిరియడ్ ను 2 సంవత్సరాలకు తగ్గించాం. ఆర్టీసీ డిపో లు ఎవరి సొత్తు కాదు. హైదరాబాద్ లో ఇబ్బందులు కలగకుండా ఎంఎంటీఎస్, మెట్రో సర్వీసులు ఫ్రీక్వెన్సీ పెంచాలని చెప్పాం ఆర్టీసీ ఉద్యోగులను రవాణా శాఖ మంత్రి గా కోరుతున్న. మీా నిరసన ప్రజాస్వామికంగా ప్రభుత్వం గురించే విధంగా ఉండాలి. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,హరీష్ రావు ఆర్టీసీ సమ్మె తో రాక్షసానందం పొందడం,మహిళా ప్రయాణికులను ఇబ్బంది కలగజేయవద్దు. తెలంగాణ అక్కా చెల్లలు దాదాపు 300 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని అన్నారు.

# రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం

**కరీంనగర్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి ఉమ్మడి కరీంనగర్ జిల్లాపైనే ఉంది. సీనియర్ నాయకుడు, దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండా మోసిన జీవన్ రెడ్డి అనూహ్యంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిల మధ్య మొదలైన మాటల యుద్ధం ఇప్పుడు గత చరిత్రను తవ్వుకునే స్థాయికి చేరింది. భూపాలపల్లి బహిరంగ సభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్యాయం చేసిందా? లేక పదవీ వ్యామోహమే ఆయన్ని మార్చిందా? అన్న కోణంలో రేవంత్ విమర్శలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లుగా అన్ని విధాలా గౌరవించిందని, ఒక్క ఏడాది పదవి లేకపోయేసరికి ఆయన తట్టుకోలేక పార్టీ మారారని రేవంత్ ఎద్దేవా చేశారు. 1983లో ఒక సామాన్య లాయర్‌గా ఉన్న జీవన్ రెడ్డికి ఎన్టీఆర్ పిలిచి అవకాశం ఇచ్చి గెలిపించారని, కానీ ఏడాది తిరగకముందే నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఆయనదని రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో విలువలు ముఖ్యమని, ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలు జీవన్ రెడ్డి నైజమని రేవంత్ ధ్వజమెత్తారు.రేవంత్ విమర్శలపై జీవన్ రెడ్డి కూడా అదే స్థాయిలో స్పందించారు. ముఖ్యంగా నాదెండ్ల భాస్కర్ రావు ఎపిసోడ్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ధీటైన సమాధానం ఇచ్చారు. తనను ఎవరూ మంత్రి పదవి నుంచి తొలగించలేదని, నాదెండ్ల భాస్కర్ రావును ఎన్టీఆర్ తొలగించినప్పుడు నిరసనగా తానే స్వచ్ఛందంగా మంత్రి పదవికి రాజీనామా చేశానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ రోజు నాదెండ్ల భాస్కర్ రావుకు కేవలం తాను మాత్రమే కాదు, సాక్షాత్తు ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అంతా మద్దతు ఇచ్చిందని రేవంత్





తెలుసుకోవాలని హితవు పలికారు. తన నిర్ణయం వెనుక వ్యక్తిగత స్వార్థం లేదని, నాడు పార్టీ తీసుకున్న నిర్ణయానికే తాను కట్టుబడి ఉన్నానని రేవంత్ వ్యాఖ్యల్లో సోయి లేదని విమర్శించారు. ఈ వివాదాన్ని గమనిస్తే ఇక్కడ ఇద్దరి వాదనల్లోనూ రాజకీయ ప్రయోజనాలే కనిపిస్తున్నాయి. జీవన్ రెడ్డి వెళ్లిపోవడం వల్ల పార్టీకి నష్టం లేదని కేడర్‌లో ధైర్యం నింపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అందుకే జీవన్ రెడ్డిని ఒక అవకాశవాదిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. మరోవైపు, జీవన్ రెడ్డి మాత్రం పార్టీలో తన ప్రాధాన్యత తగ్గిందని, తన సొంత నియోజక వర్గంలో తనకు తెలియకుండానే నిర్ణయాలు జరుగుతున్నా యన్న అసంతృప్తితోనే బయటకు రావాల్సి వచ్చిందని చెప్పుకొ స్తున్నరా?. పాత చరిత్రను రేవంత్ తప్పుగా వాడుతున్నారని ఆయన వాదిస్తున్నారు.కాంగ్రెస్ గొడుగు కింద కలిసి పనిచేసిన ఈ ఇద్దరు నేతలు, ఇప్పుడు పరస్పర ఆరోపణలు చేసుకోవడం కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తోంది. జగిత్యాల రాజకీయాలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. జీవన్ రెడ్డి చేరిక బీఆర్ఎస్‌కు ఏ మేరకు బలాన్నిస్తుంది? రేవంత్ రెడ్డి దూకుడు కాంగ్రెస్‌ను ఎలా కాపాడుతుంది? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# తెలంగాణలో చావు విమర్శలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలంటే ఒకప్పుడు మేధోమథనం, సిద్ధాంత వైరుధ్యం, హుందాతనంతో కూడిన వాదోపవాదాలు. కానీ, దురదృష్టవశాత్తు నేడు ఆ స్థానాన్ని వ్యక్తిగత విద్వేషాలు, జుగుప్సాకరమైన 'చావు' విమర్శలు ఆక్రమిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య సాగుతున్న ఈ తాజా వాగ్వివాదం కేవలం రాజకీయ వైరం మాత్రమే కాదు, ఇది రాష్ట్ర రాజకీయ సంస్కృతి ఏ స్థాయికి దిగజారుతోందో చెప్పే ఒక ప్రమాద సంకేతం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడిచిన కొన్ని నెలలుగా కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా భూపాలపల్లి సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. "వచ్చే ఎన్నికల్లో నిన్ను జగిత్యాలలో బొందదీసి పాతరేయకపోతే పేరు మార్చుకుంటాను" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, ఒక మాజీ ముఖ్యమంత్రిని, పైగా వయసులో పెద్దవారైన వ్యక్తిని ఉద్దేశించి ఇలాంటి భాష వాడటం ఎంతవరకు సమర్థనీయం?ఇన్నాళ్లు రేవంత్ విమర్శలపై మౌనంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఈసారి తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. "నీవు ఎన్ని జన్మలెత్తినా నేను చావను కొడకా.. మీా అక్రమాల అంతు చూసే వరకు బతికే ఉంటా" అంటూ ఆయన ఇచ్చిన రిప్లై తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. తన చావును కోరుకునే వారికి, తన ఉనికిని ప్రశ్నించేవారికి ఇది కేసీఆర్ ఇచ్చిన బలమైన సంకేతంగా ఆయన అనుచరులు భావిస్తున్నారు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ పరస్పర దూషణల్లో ప్రజా సమస్యలు ఎక్కడో అట్టడుగుకు వెళ్ళిపోతున్నాయి.తెలంగాణ సమాజం సహజంగానే సంస్కారవంతమైనది. శత్రువునైనా గౌరవించే సంప్రదాయం ఇక్కడిది. రాజకీయం అంటే ప్రజల కోసం చేసే పోరాటం కావాలి కానీ, ఒకరి చావును మరొకరు కాంక్షించే స్థాయికి దిగజారకూడదు. ముఖ్యమంత్రి అనే వ్యక్తి కేవలం ఒక పార్టీకి నాయకుడు మాత్రమే కాదు, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అత్యున్నత పదవిలో ఉన్నవారు. ఆ పదవికి ఒక గౌరవం, హుందాతనం ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ కర్త, కర్మ, క్రియ. విభేదాలు ఉండవచ్చు, విమర్శలు చేయవచ్చు.. కానీ ఆయన ఉనికినే దెబ్బతీసేలా మాట్లాడటం సామాన్య ప్రజానీకానికి రుచించడం లేదు.రేవంత్ వ్యాఖ్యలను సమర్థించే కాంగ్రెస్ నేతలు, గతంలో కేసీఆర్ కూడా ఇదే స్థాయిలో "బొంద పెడతాం", "నరికి పొలాల్లో వేస్తాం" వంటి వ్యాఖ్యలు చేశారని గుర్తు చేస్తున్నారు. అయితే, నాడు తెలంగాణ ఉద్యమ కాలం. ప్రజల్లో ఆవేశం నింపాల్సిన అవసరం ఉంది. కానీ నేడు మనం ఒక స్వతంత్ర రాష్ట్రంలో ఉన్నాం. ఇప్పుడు కావలసింది కక్షలు కాదు, అభివృద్ధి. ఒక తప్పును మరొక తప్పుతో సమర్థించడం రాజకీయ అపరిపక్వతకే నిదర్శనం. రాజకీయ నాయకులు తమ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఇలాంటి ఘాటైన డైలాగులు పేలుస్తుంటారు. కానీ, ఇవి కేడర్‌లో జోష్ నింపుతాయేమో కానీ, తటస్థ ఓటర్లలో మాత్రం ఏహ్యభావాన్ని కలిగిస్తాయి. ప్రజాస్వామ్యం అంటే చర్చల వేదిక కావాలి కానీ, శాపనార్థాల వేదిక కాకూడదు.తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కావాల్సింది వివేకం. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు. నాయకులు వాడే భాష, వారు ఇచ్చే గౌరవం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి. రేవంత్ రెడ్డి ఇకపైనైనా తన భాషా ప్రయోగాన్ని సమీక్షించుకుంటారని, కేసీఆర్ వంటి సీనియర్ నేతలు చర్చను అభివృద్ధి వైపు మళ్ళిస్తారని తెలంగాణ సమాజం ఆశిస్తోంది. చావు రాజకీయాలు మాని, బతుకు దెరువు రాజకీయాలు చేయడమే నేటి అవసరం.

# మళ్లీ కొత్త కమిషన్ నియామకం?

-మొదటిపేజీ తరువాయి

చర్చించనుంది రాష్ట్ర ప్రభుత్వం. కేబినెట్‌కు అడ్వకెట్ జనరల్‌ను పిలవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనుంది. రేపటి సమావేశానికి అడ్వకేట్ జనరల్ హాజరుకానున్నారు. కేబినెట్ సమావేశం తర్వాత నిర్ణయం తీసుకుని ఆ మేరకు ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. కాగా, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును హైకోర్టు నిలిపివేసింది. రిపోర్టు ఆధారంగా చర్చలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. కమిషన్ నిబంధనలు పాటించలేదని పేర్కొంది.

## బస్సులు డిపోలకే పరిమితం

-మొదటిపేజీ తరువాయి

పరిష్కరిం చకుంటే మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతామని ఆర్టీసీ ఐకాస నేతలు స్పష్టంచేశారు. సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లోనూ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కార్మికుల సమ్మెతో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. పికెట్, కంటోన్మెంట్, రాణిగంజ్ డిపోలలో బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉత్తర తెలంగాణకు వెళ్లాల్సిన బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెదక్ డిపో ముందు బైఠాయించి సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులను పోలీసులు పక్కకు తరలించి పటాన్‌చెరుకు ఓ బస్సు పంపించడంతో కార్మికులకు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. సంగారెడ్డిలో ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు సమయానికి పరీక్షలకు వెళ్లలేక పోయామని చెప్పారు. కొందరు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు సైతం వెళ్లలేక పోతున్నామని వాపోతున్నారు.

### ప్రైవేట్ సిబ్బందితో ఆర్టీసీ బస్సులు

ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెతో మంచిర్యాల డిపో అధికారులు చర్యలు చేపట్టారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా కండక్టర్ లేకుండానే ప్రైవేట్ సిబ్బందితో ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సమ్మె ఉద్రిక్తతల నడుమ కొనసాగింది. ఆరు డిపోల పరిధిలో విధులు బహిష్కరించిన కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో జేఏసీ పిలుపుతో కార్మికులు సమ్మెకు దిగారు.

### డిపోల ఎదుట ఆందోళన

ఆర్టీసీ కార్మికులకు ఈ పరిస్థితి రావటం బాధాకరమని ఏ కార్మికుడు కూడా సమ్మెకు వెళ్లాలని అనుకోరని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి తెలిపారు. సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు జగిత్యాల డిపోలో ఆయన సంఘీభావం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ సమ్మె కొనసాగింది. జిల్లావ్యాప?తంగా 600 కుపైగా బస్సులు డిపోలకే పరిమితమైయ్యాయి. ఖమ్మంలో సమ్మె సంపూర్ణంగా కొనసాగింది. కార్మికులు బస్సులను నిలిపి తెల్లవారుజాము నుంచే డిపోల ఎదుట ఆందోళన చేశారు. రీజియన్‌లోని 7 డిపోలకు చెందిన 608 బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 7 డిపోల్లో బస్సులు పాక్షికంగా నడిచాయి. జిల్లాలో 180కి పైగా ఉన్న ఎలక్ట్రిక్, ప్రైవేటు బస్సులు ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేర్చాయి. సూర్యాపేట జిల్లా కోదాడ బస్ డిపో ఎదుట కార్మికులు సమ్మెకు దిగారు.

### పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. సమ్మెకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కార్మిక వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం పంతాలు పట్టింపులకు సామాన్యులు బలయ్యే ప్రమాదముందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే ప్రభుత్వంలో విలీనం చేయడం లేదని ఆరోపించారు. సమ్మె నేపథ్యంలో హైదరాబాద్లో మెట్రో సర్వీసులను పెంచారు. సమ్మె కాలంలో 56 అదనపు మెట్రో రైళ్లు నడుపుతోంది. మియాపూర్-ఎల్బీనగర్ మార్గంలో 4 నిమిషాల 20 సెకన్లకో మెట్రో ట్రైన్, నాగోల్-రాయదుర్గం మార్గంలో 3 నిమిషాల 40 సెకన్లకో మెట్రో ట్రైన్ తిరుగుతున్నాయని సంస్థ ప్రకటించింది.

## కేసీఆర్, హరీష్‌కు భారీ ఊరట



**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును హైకోర్టు నిలిపివేసింది. రిపోర్టు ఆధారంగా చర్చలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని కోర్టు పేర్కొంది. ఇదే సమయంలో కమిషన్ నియామకం చట్టబద్ధమే అని స్పష్టం చేసింది. కాగా, ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై బుధవారం విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై తుది తీర్పు వాయిదా పడిన విషయం తెలిసిందే. మెగా ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసింది. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి ఈనెల 22వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవకతవకలు జరిగాయంటూ.. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామంటూ మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరికాదన్నారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని కమిషన్ వేసినట్లు తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రికార్డుల ఆధారంగానే ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా పిటిషనర్లతోపాటు పలువురికి నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిందని.. కాబట్టి పిటిషన్‌లను కొట్టివేయాలని కోరారు.

## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం పటాపంచలు

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ఈ సంవత్సరం కరువు ఉంది అనగానే కాళేశ్వరమే కల్పతరువని గ్రహించిన రేవంత్ రెడ్డి మేడిగడ్డకు పరుగులు పెట్టారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం రేవంత్ రెడ్డికి ఇప్పటికే అర్థం అయ్యి ఉంటుందని వివరించారు. ఇవ్వాళ కూలింది కాళేశ్వరం కాదని, కేసీఆర్ మీద కాంగ్రెస్ చేసిన కుట్రలు, అబద్ధాలు, మోసపూరిత గారడీలు కుప్పకూలాయని స్పష్టం చేశారు.తెలంగాణ సమాచారం హైకోర్టు తీర్పుతో నిజం నిరూపితమై, కాళేశ్వరం కాలర్ ఎగరేసి నిటారుగా నిలబడ్డదని అభివర్ణించారు. కాంగ్రెస్ కక్కుర్తికి ఎస్ఎల్‌బీసీ కుప్పకూలి అక్కడ పనిచేస్తున్న కార్మికులు జల సమాధి అయిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు. ఇప్పటికీ వాళ్ల శవాలు బయటికి తీయలేదని, ఇది కాంగ్రెస్ అవినీతికి నిదర్శనం కాదా? అంటూ ప్రశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఆగమేఘాల మీద స్పందించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో కూలిన ప్రాజెక్టుల పైన ఎందుకు స్పందించ లేదని అన్నారు.

### ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ మద్దతు

ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున మద్దతు ప్రకటిస్తున్నామని కేటీఆర్ వెల్లడించారు.ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని అడుగుతున్నారని, తక్షణమే ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

# జలవధూటి కృష్ణవేణి.. పచ్చని పంటలకు ప్రాణధార!

మెయిన్ స్ట్రీమ్ మీడియా 'మతలబి' అయినప్పుడు సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సోషల్ మీడియా ప్రజల ఆలోచనలకు అద్దం పడుతుంది. సమాజ సహజ రూపాన్ని ప్రజల ముందు స్పష్టంగా ఉంచుతుంది. మెయిన్ స్ట్రీమ్ మీడియా మాత్రం దాని పోషకుల ఆలోచనా ధోరణికి అనుకూలంగా వార్తలను ప్రచురిస్తుంది. వాస్తవాలను మరుగున పరుస్తుంది తెలంగాణ విషయంలో గత ఆరు దశాబ్దాలుగా ఇదే జరుగుతూ వచ్చింది. న్యూస్ కన్నా వ్యూస్ ఎక్కువగా ప్రచురితమయ్యేవి. తెలంగాణ ఉద్యమ కాలంలో ఇది చూశాం. ఉద్యమ నేతల మాటలను, ప్రజల ఉద్యమాలను మెయిన్ స్ట్రీమ్ మీడియాలో తప్పుడు రీతిలో చిత్రీకరించేవారు. 2023 ఎన్నికలకు ముందు చూశాం. గత రెండున్నరేండ్ల నుంచీ చూస్తున్నాం. ఇప్పటి పరిస్థితుల్లో కూడా ఇదే తరహాలో మీడియా ప్రభావం కొనసాగుతున్నది.తెలంగాణ సమాచారంఈ ఉపోద్ఘాతం ఎందుకంటే..ఈ మధ్య ఒక వ్యక్తికి చెందిన సోషల్ మీడియా పోస్ట్‌ను చూశాను. అందులో చాలా చక్కగా ఆయన ఆకాంక్షించాడు. అదేమంటే.. మనం (ఆంధ్ర ప్రాంత ప్రజలనుద్దేశించి) గోదావరి నీళ్లను బ్రహ్మాండంగా వాడుకోగలిగాం. కానీ కృష్ణా నది నీళ్లను ఇంకా వాడుకలోకి తేవడం లేదు. ఆయన ఉద్దేశం మంచిదే. అది స్పష్టంగా ఆంధ్ర ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాసింది. నది నీళ్లను కరువు ప్రాంతాలకు మళ్లించే ప్రణాళికలు ప్రజల ప్రయోజనాలను ఆశించి చేయడం ప్రభుత్వాల కర్తవ్యం. క్లాసికల్ చరిత్రకారులు కొందరు ఇలా చెప్పేవారు..దేశ అభివృద్ధిని అంచనా వేయడానికి అక్కడి ప్రభుత్వం శక్తి (ఎనర్జీ)ని ఎంత బాగా ఉత్పత్తి చేస్తున్నది, ఎంత బాగా ఉపయోగిస్తున్నది అనే సమీకరణం (ఈక్వేషన్) ఆధారం అని. ౹ా=జు శ ౧. ౹ా అంటే ప్రోగ్రెస్, జు అంటే జుఅవతీస్త్రంఎ జుూతీశీసబఎవస, ౧ అంటే ఎనర్జీ ప్రొడ్యూస్ చేయడానికి ఎటువంటి టెక్నాలజీ వాడతారు). ఈ సమీకరణాన్ని నీళ్ల ఉపయోగం, వినియోగానికి అన్వయిస్తే ఒక రాష్ట్రం తన సహజ నీటి వనరులను ఎంత బాగా వాడుకలోకి తెస్తుంది, ఉపయోగిస్తుంది అనేది ౹ా=ఔ శ ౧ అని మనం చెప్పవచ్చు. దీన్ని బట్టి ఆ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రజల మీద చిత్తశుద్ధిని అంచనా వేయవచ్చు. ఇది ఒక శాస్త్రీయమైన మార్గమని చెప్పాలి. ఈ సమీకరణం ద్వారా ప్రభుత్వాల పనితీరును సులభంగా అంచనా వేయడం సాధ్యమవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడి తొలి ప్రభుత్వ ప్రాధాన్యతలు, నీళ్ల వినియోగానికి దాని కృషిని చూశాం. అందుకే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన కొన్నేండ్లలోనే వ్యవసాయ ఉత్పత్తుల్లో మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి చేరుకున్నది. ఈ ప్రయత్నాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉన్నది. గోదావరి నీటి వినియోగం దాదాపు అనుకున్న స్థాయిలో అందుకోగలిగినా కృష్ణా నీళ్ల విషయంలో ఇంకా జరగాల్సినది చాలా ఉన్నది. ఇది ఒక పెద్ద సవాల్‌గానే మిగిలిపోయిం ది. గోదావరి నదీ పరీవాహక ప్రాంతం కన్నా కృష్ణ నది పరీవాహక ప్రాంతం ఎక్కువ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది. తలాపున కృష్ణమ్మ ప్రవహిస్తున్నా పాలమూరు ప్రజలు తలోదిక్కున వలస బాట పట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు మహబూబ్‌నగర్ వలసల జిల్లాగా దేశమంతా పరిచయమే. అత్యంత వెనుకబడిన జిల్లాల్లో మహబూబ్‌నగర్ ఒకటిగా ఉండేది, ఇది చాలా దురదృష్టకరమైన వాస్తవం. ఇక్కడి కరువు వల్ల ఒక దశలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేయడం 'రాజకీయ ఆనవాయితీగా' వచ్చింది. ప్రజల బాధలను రాజకీయంగా ఉపయోగించుకోవడం అంటే ఇదే. ఇంకొక ముఖ్యమైన జిల్లా నల్గొండ. ఇది కూడా కృష్ణా నది ఒడ్డున ఉన్నా, తాగడానికి కూడా నీళ్లకు నోచుకోని జిల్లా. ఫ్లోరైడ్ సమస్యకు 'బ్రాండ్ అంబాసిడర్' అయిన జిల్లా దేశంలో ఏదైనా ఉందంటే అది నల్గొండ జిల్లా అని చెప్పవచ్చు. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాతో పాటు రంగారెడ్డి జిల్లా కూడా కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఉన్నదే. ఒకవేళ ఈ నదిపై ఏదైనా ప్రాజెక్ట్ కడితే దాని ఫలాలు ముందుగా ఈ మూడు జిల్లాల ప్రజలకు అందాలి. ఈ జిల్లాల అవసరం తీరిన తరువాతే వేరే జిల్లాలకు మళ్లించాలి, ఇది సహజమైన, న్యాయమైన విధానం.కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడక ముందు అర్ధ శతాబ్దం పాటు జరిగిందేంటి? ఈ జిల్లాల ప్రయోజనాలు దేవుడెరుగు. కృష్ణా నది ప్రాజెక్టుల నీటిని నది బేసిన్ అవతల పక్క నది బేసిన్‌లోకి మళ్లించారనేది వాస్తవం. ఇది చాలాకాలం నుంచి కొనసాగుతున్న అన్యాయం. గోదావరి నదికి, కృష్ణా నదికి ఈ విషయంలో ఒక వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి..తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గోదావరి నదిపై ఎటువంటి ఆనకట్టలు/ప్రాజెక్టులు (శ్రీరామ్‌సాగర్, పాక్షికంగా ఎల్లంపల్లి మినహా) కట్టలేదు. ఎందుకంటే..గోదావరి నది నిరంతరం ప్రవహిస్తేనే ఏపీలోని గోదావరి జిల్లాలు, ఇతర ప్రాంతాల్లో పంటలు పండుతాయి. అదే కృష్ణా నది విషయానికొస్తే దీనిపై ప్రాజెక్టులు కట్టారు. కానీ వాటి ప్రయోజనాలను మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు అందకుండా చేశారు. ఇది ఒక పెద్ద వైఫల్యం.తెలంగాణ సమాచారం ఇక ముఖ్యమైన విషయానికి వద్దాం..ఇంత జరుగుతున్నా ఈ రెండు జిల్లాల ప్రజల రాజకీయ ధోరణి ఎలా ఉన్నది? ముఖ్యంగా ఇక్కడి రైతులు, గ్రామాల్లో నివస్తిస్తున్న ప్రజలు ఎందుకు నిస్సహాయంగా ఉండిపోయారు. కృష్ణమ్మ.. పక్క పరీవాహక ప్రాంతానికి పరుగులిడినా ఎందుకు సంఘటితంగా ప్రతిఘటించలేదు? ఇది ఒక పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. ఇక్కడ రెండు కారణాలు చూడవచ్చు. ఒకటి..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయం లేకపోవడం. అన్ని పార్టీల ఐచీూలో అంతర్గత వలస ధోరణి ప్రబలంగా ఉండడం. ఇక్కడి ప్రజల ఓట్లు కావాలి, సీట్లు కావాలి. కానీ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు పట్టవు. ఇది చాలా స్పష్టమైన వాస్తవం. రెండవది..ఇక్కడి ప్రజల్లో ప్రబలంగా నాటుకుపోయిన నిర్లిప్తత. ఎటువంటి భయంకరమైన నిర్లిప్తత అంటే 'కృష్ణా, గోదావరి నీళ్లు మీకు చెందవు' అనే ఒక అబద్ధాన్ని బలంగా నమ్మారు. ఎందుకంటే తెలంగాణ ప్రాంతం పీఠభూమి. కృష్ణా, గోదావరి నదులు లోతులో పారతాయి. కానీ ఇక్కడి భూములు ఎత్తులో ఉన్నాయి అనే తప్పుడు భావన. గోదావరి గలగలలు, గోదావరి పుష్కరాలు, కృష్ణమ్మ బిరబిరలు, కృష్ణమ్మ హారతులు ఆంధ్ర ప్రాంతానికే పరిమితం. తెలంగాణ ప్రజలు కేవలం ఎఱ-ఝుఅసవతీం మాత్రమే అనే ఆలోచన తెలంగాణ ప్రజల మనసులో స్కూల్ పుస్తకాల నుంచే చొప్పించారు. ఇక్కడి ప్రజలు, ముఖ్యంగా రైతులు, తమకు గోదావరి నీళ్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయి, తమ చెరువులు ఎప్పుడు నింపుతారని రాజకీయ పార్టీలను అడిగిన ఉదంతాలు లేవు. అలాగే కృష్ణా నది నీళ్లు పక్క ప్రాంతానికి పోతుంటే జలహారతులు పట్టిన నాయకులను, రాజకీయ పార్టీలను నిలదీసిన సందర్భాలూ లేవు. ఇది ఒక దురదృష్టకరమైన సత్యం. గోదావరి జిల్లాల్లో కరువును ఆనకట్టలు, కాలువలు పరిష్కరించాయి. గుంటూరు, కృష్ణా జిల్లాలు సుసంపన్నంగా ఎదగడానికి నాగార్జునసాగర్ దోహదపడింది. ఇప్పుడు కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు కూడా అదే మార్గంలో ప్రజల జీవన స్థితిగతులను మారుస్తున్నది. ఈ విజయాలను చూసి రైతులు నీటి మళ్లింపు ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. ఇది వారి భవిష్యత్తుకు మార్గం చూపుతుంది. తెలంగాణ పల్లెల్లో నది నీళ్లను సాగునీటి రంగానికి మళ్లించటం వల్ల రైతులు, ప్రజలకు ఎన్నో లాభాలు ఉన్నాయని గ్రహించలేకపోవటం కూడా ఇలాంటి గా కనిపిస్తున్నది. మన కండ్ల ముందు కనిపిస్తున్న వాస్తవాలను కూడా మనం గుర్తించలేకపోతున్నాం. ఇంతటి చైతన్యం, స్పృహ లేకపోవటానికి కారణం.. ప్రభుత్వం వ్యవసాయానికి నీళ్లు అందించడం, ఇరిగేషన్ అనేది ఒక గా ఇక్కడి రైతులు, ప్రజలు పరిగణించటం. ఎలక్ట్రిసిటీ ఒక అయింది కానీ ఇరిగేషన్ వాటర్ మాత్రం ఇంకా ఒక్ అవవ౧ గానే మిగిలిపోయింది. ఇది మన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నది.ఇది ఎప్పుడు గా మారవచ్చునంటే..ప్రజలు, రైతులు, యువత వీటి మీద ఆలోచించటం, ప్రశ్నించటం మొదలుపెట్టినప్పుడు. ఇంతకు ముందు చెప్పినట్టు, మనకు సొంత రాష్ట్రం ఏర్పడ్డా జాతీయ రాజకీయ పార్టీల్లో ఉండే వలన ఆ పార్టీ నాయకులు వారి అధినాయకత్వాలను నిలదీయలేరు. దీనిని ప్రజలు గ్రహించాలి. చర్చించాలి. ప్రశ్నించాలి. ఇది ఒక సామూహిక బాధ్యత. మీడియా, పత్రికలు, టీవీ చానళ్లు, సోషల్ మీడియాల్లో వచ్చే వార్తలను సూక్ష్మంగా పరిశీలించి నిజానిజాలు గ్రహించాల్సిన బాధ్యత ఈ తరానికి ఉన్నది. భవిష్యత్ తరాల భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడే చైతన్యం పొందాలి.

# విద్యారణ్యుడి దిశానిర్దేశం విజయనగర సామ్రాజ్య ఉద్భవం

ఆదిశంకరుని అనంతరం అంతటి వారిగా పేరెన్నికగన్నారు విద్యారణ్యస్వామి. విఖ్యాత పురుషుడు, మహాయోగి, మహామతి, కవి, తాత్వికుడు, ద్రష్ట, వేదత్రయ భాష్య కర్త, బ్రహ్మవిద్య పారంగతుడు, శ్రౌత స్మార్త క్రియా పరుడు, వేదాంత శాస్త్ర ఆది రచయిత, శతాధిక గ్రంథకర్త, విశేషించి విజయనగర మహా హిందూ సామ్రాజ్య నిర్మాత, రాజ్య స్థాపకుడు, మహామంత్రి, హిందూ మతోద్ధారకుడు, విరూపాక్ష పీఠ స్థాపకుడు, శృంగగిరి పీఠాధిపతిగా పలు విధ ప్రత్యేకతలు లతో , జగత్ ప్రసిద్ధి పొందారు విద్యారణ్యస్వామి.1267 లో వైశాఖ శుక్ల సప్తమి నాడు జన్మించి, 1331 లో సన్యాసం స్వీకరించి, శృంగేరి పీఠాధిపత్యం వహించారు. 1386 లో శుద్ధ త్రయోదశి నాడు సిద్ధి పొందారు విద్యారణ్యులు. విద్యారణ్య స్థాపిత పుష్పగిరి తదితర స్థలాలలో, జ్యేష్ఠ శుక్ల త్రయోదశి నాడు, ఆరాధనోత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు. ఉత్తర హిందూ దేశమంతా మహమ్మదీయుల వశమై, అన్యమతస్తుల ఆధిపత్యం అధికమైన పరిస్థితులలో, శంకరుని తర్వాత అంతటి వాడైన, ప్రాధాన్యత కలిగిన విద్యారణ్యుడు విద్యానగరం (విజయనగర) సామ్రాజ్య నిర్మాత సామ్రాజ్య రక్షకులు అయినారు. భరత జాతిని జాగృతపరిచే చేందుకు అహరహం శ్రమించి, విశేష కృషి సల్పి లక్ష్యసాధనలో సిద్ధి పొందారు. ముస్లిం మతం బలవంతంగా పుచ్చుకొన ఇష్టపడని స్థితిలో, తిరిగి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి, కల్పవృక్షమై నిలిచారాయన. 1331లో ప్రజోత్పత్తి సంవత్సర కార్తీక శుద్ధ సప్తమి నాడు శృంగేరి పీఠాధిపత్యం వహించారు. తమకు ముందున్న శృంగేరి పీఠాధిపతులు, విద్యా తీర్థుల అనుమతితో శృంగేరి పీఠానికి అనుబంధంగా విరూపాక్ష, పుష్పగిరి, శివగంగ, ఆమని సంకేశ్వర్, కొల్లాపురంలలో స్థాపనలు గావించి, తద్వారా హిందూమత దీక్షలు ఇప్పించి, అన్య మతాల బాధితులకు ఆశ్రయ దాత అయినారు. "పరాశర మాధవీయం" అనే స్మృతి గంథంలో తమ గూర్చి చెప్పుకున్నారు. శ్రీమతి మాయణునిల తనయుడై, సాయన, సోమ నాథుడు ఇరువురు సోదరులు, సింగల సోదరిని కలిగి, కృష్ణ యజుర్వేది, బోధాయన సూత్రుడు, భారద్వాజ సగోత్రుడు, మాధవ జన్మనామం కలిగి, సన్యాసి నుంచి "విద్యారణ్య" నామధేయులైన స్వామి, బాల్యమున విద్యాభ్యాసం నాటికి దక్షిణ భారతంలో ఆర్ష పరిస్థితి శోచనీయమై, వేదశాస్త్రాలు అడుగంటి, శ్రౌతస్మార్త విద్యలు భ్రష్ట మై, ఉపనిషన్మతం పెడత్రోవలో పడి, మతం పలు శాఖలుగా చీలిన పరిస్థితులలో, విద్యారణ్యుడు అవతరించి వేద మతాన్ని ఉద్ధరించారు. మత త్రయాచార్యులు, వేదాంత శాస్త్రాలను మాత్రమే విస్తరింప చేయగా, వేదార్థ విశదీకరణ కానరాని స్థితిలో, గాయత్రీ మంత్రోపాసకుడై, భువనేశ్వరి మాత ప్రత్యక్ష ప్రసన్నతో, హరిహర బుక్కరాయలచే రాజ్యస్థాపన గావించి, 1350–13 ఏళ్ల మధ్య కొంత కాలము మంత్రిగా ఉండి, 1400 గ్రంథాలు రచించి 1380 లో శృంగేరి పీఠాధిపతులై లౌకిక, వైదికాంశములలో, అసమాన ప్రతిభులై, మత, రాజ్యోద్ధరణ గావించినట్లు, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. సర్వజ్ఞ విష్ణు అనే గురువు వద్ద లేదా వేదాంత శాస్త్రాలు ఆయన అభ్యసించినట్లు సర్వదర్శనం సంగ్రహంలో ఉంది. బ్రహ్మచర్యాశ్రమం నుండి మాధవుడు సన్యసించినట్లు చెబుతారు కానీ చాళుక్య చక్రవర్తి మంత్రి అయిన వీతి హోత్రుని కుమార్తె వీతి హోత్రి అను కన్యను తల్లిదండ్రుల ఆజ్ఞానుసారం పెండ్లి చేసుకుని కొంతకాలం సంసారం సాగరమున ఉన్ననూ, బ్రహ్మచర్య నిష్ఠా గరిష్టుడు అగుటచే యవ్వన వంతులుగా ప్రకాశించి నట్లు పురాణపండ రామ్మూర్తి పేర్కొన్నారు. అన్యమతస్తుల ఆగడాలు కలత పెట్టగా, మాధవుడు తుంగభద్ర తీరాన భువనేశ్వరి అమ్మవారిని గురించి గాయత్రి మంత్రంతో తీవ్ర తపస్సు ప్రారంభించగా అమ్మవారు ప్రత్యక్షమైన వేళ... ఆయన ఐశ్వర్యం కావాలని కోరుకోగా, అందుకు ఆయనకు అర్హత లేదని, అమ్మ వారు చెప్పిన ప్రకారం సన్యసించి శృంగేరి పీఠాధిపత్యాన్ని వహించగా, అప్పుడు, ఆ జగజ్జనని మూడు గడియల సేపు సువర్ణ వృష్టి కురిపించినట్లు కథనాలు. భువనేశ్వరి మాత అనుగ్రహించిన అపార సంపత్తిని విరూపాక్ష పీఠం నెలకొల్పడానికి, విద్యా నగరాన్ని పెంపొందించడానికి, విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడానికి ఉపయోగించారు."ధర్మపురి తో విద్యారణ్యుల అనుబంధం" విజయనగర సామ్రాజ్య రాజధాని విజయనగరాన్ని నిర్మించిన, శృంగేరి పీఠం అధిష్ఠించిన పవిత్రాత్ములకు, ధర్మపురి క్షేత్రంతో విడదీయాలని సంబంధం, అనుబంధం ఉన్నాయి. ప్రాచీన ఆర్ష విద్యా, సంస్కృతులకు కేంద్ర స్థానం అయి, వేద విద్యకు కాణాచియై, చరిత్రకందని అంత పూర్వ కాలికంగా, ఉజ్వల సాంస్కృతిక వైదిక పౌరాణిక పుణ్యస్థలమై, పవిత్ర గోదావరి తీర క్షేత్రమైన ధర్మపురితో, ఆయనకు అత్యంత సాన్నిహిత్యం ఉంది. ఈ నేపథ్యంలోనే శాలివాహన శకం 1258 (క్రీస్తుశకం 1336) ధాత్రు నామ సంవత్సర వైశాఖ శుక్లపక్ష సప్తమి పుష్యమి నక్షత్ర సింహ లగ్నం సుముహూర్తాన, "విజయనగర సామ్రాజ్య స్థాపన" సమయాన ధర్మపురికి చెందిన, చతుర్వేద పండితులను, ఆహ్వానించినట్లు చెప్పబడుతున్నది. పింగళి సూరన "కళా పూర్ణోదయం"లో చతుర్వేదాలు, బ్రాహ్మణ కుమారులుగా, ధర్మపురిలో జన్మించినట్లు గాధ నిర్మించారు. చతుర్వేదాలు ప్రభవించడానికి, యోగ్యమైన క్షేత్రంగా ధర్మపురి సూరన భావించాడు. అంతేగాక ధర్మపురికి, విజయనగర రాజ్యానికి, దగ్గర సంబంధం ఉన్నట్లు, చారిత్రక పరిశోధకులు, బహు గ్రంథ కర్త, డాక్టర్ సంగనభట్ల నరసయ్య ఈ విషయంలో విశేష కృషి సలిపారు. ధర్మపురి లోని యోగ నరసింహుడు విజయనగరంలోనూ ఆరాధ నీయుడైనాడు. ధర్మపురి లోని 60 స్తంభాల గుడిని పోలిన వంద స్తంభాల విఠలాలయం హంపిలో ఉంది. హంపీలోని తుంగభద్ర నదిలో కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న చక్రతీర్థం, గోదావరిలోని చక్రతీర్థం పోలి ఉంది. ధర్మపురి లాంటి కళ్యాణ డోలోత్సవ మంటపాలు, విఠలేశ్వర మందిరం అందులోనూ ఉన్నాయి. కృష్ణ దేవరాయల సోదరుడు వీర నరసింహ రాయలు ఉదయమే, నూటొక్క దివ్య క్షేత్రాలు ప్రసాదం తీసుకొనిదే, రాయ సింహాసనం అధిరోహించే వారు కాదట. అలా నూటొక్క దివ్య తిరుపతిలలో ఒకటిగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా ధర్మపురి ప్రసిద్ధమైనది. ధర్మపురి క్షేత్రంలో వీధి వీధికి శివలింగం, నంది, పార్వతి, గణపతి, ఆంజనేయులుతో కూడిన "శివ పంచాయతనాలు" అనబడే గ్రామ రక్షక దేవతల గద్దెలు ఉన్నాయి. ఇలాంటివే శృంగేరి లోనూ ఉన్న నేపథ్యంలో, ధర్మపురి ప్రాంత ప్రభావితుడైన విద్యారణ్యుల ద్వారానే ఈ సాంప్రదాయం ప్రబలినట్లు చెబుతారు. దక్షిణామ్నాయ శృంగేరి పీఠం 12వ అధిపతి అయిన విద్యారణ్యులు, ధర్మపురి లో నివసించి, వేదాధ్యయనం చేసినట్లు, విజయనగర రాజ్య స్థాపకుడు హక్క, బుక్క సోదరులలో జ్యేష్ఠుని పట్టాభిషిక్తుడిని చేసి "హరిహర రాయలు" అని నామమిడినట్లు, ఇది హరి హర క్షేత్ర మైన ధర్మపురి ప్రభావ ఫలితమేనని, హరిహర అభేదమైన నరసింహునికి, శివునికి సమాన పూజలు, అనాదిగా జరుగుతూ, బ్రహ్మ, శివ అంశలతో జన్మించిన ఆంజనేయుని, గణపతి విగ్రహాలు నరసింహ ఆలయంలో కలిగి, శివకేశవ అభేద తత్వాన్ని చాటుతూ, స్మార్త ఆగమ పూజ రీతులతో, శైవ వైష్ణవ ఆగమ విధానాలతో, ఉభయ దేవతలు ఉపాస్యులుగా, ఆచరించే సత్సంప్రదాయం, విద్యారణ్యుల పై తీవ్ర ప్రభావం చూపినట్లు, అది యావత్ భారతానికి ఆదర్శ ప్రాయమైనట్లు భావించ డానికి ఆధారాలు ఊతమిస్తున్నాయి. జాతిని ఉత్తేజ పరిచిన మహనీయులలో అగ్రశ్రేణికి చెందిన విద్యారణ్యులను ఏడాదికి ఒక నాడైనా ఆరాధించడం, మన విధాయక కృత్యం. వివిధ పీఠాలలో వలెనే ప్రతి చోట ఆయన స్మరణ, పూజ సాగ వలసి ఉంది. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికారులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థ లో ఈ "భారత పౌర సేవలు" అతిముఖ్య రంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరి పాలనా బాధ్యతలను నిర్వర్తిం చే గురుతర బాధ్యత ఈ రంగా నిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్ది మంది ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌర సేవల అధికారు లు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసన కర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలు పరుస్తుంది.పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ. ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్ర స్థాయిలో విజయ వంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింప బడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్ బీ తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో వున్న భారత పౌరసేవా రంగం (ఇండియన్ సివిల్ సర్వీసెస్) పూర్వ బ్రిటీషు ఇండియా భారత ప్రజా సేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహిం చేందుకు, ప్రశంసిం చేందుకు పౌర సేవలం దినోత్సవాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులైన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసు కునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు.బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వ్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభిం చారు.1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకా ర్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్రం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందిం చిన వ్యక్తులకు బృందాలను పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా నుంది. అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధాన మంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించ బడుతాయి. పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు.విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు.పి.ఎస్.సి) ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు.ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరీలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామి గంగే యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతి పదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు.

# భూమికి ఊపిరాడటం లేదు

మానవ చరిత్రలో మనం అత్యంత సంపన్నమైన కాలంలో ఉన్నామని సంబరపడుతున్నాం. కానీ, అదే సమయంలో మనం అత్యంత ప్రమాదకరమైన శిథిలాల మీద నిలబడి ఉన్నామన్న నిజాన్ని విస్మరిస్తున్నాం. ఏప్రిల్ 22 – ధరిత్రి దినోత్సవం. ఇది కేవలం పచ్చని చెట్ల ఫోటోలు షేర్ చేయడానికో, ఉపన్యాసాలు దంచడానికో పరిమితం కాకూడదు. పకృతిపై మనం సాగిస్తున్న 'నిశ్శబ్ద యుద్ధం' గురించి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయమిది. నిన్నటి వరకు మనం ప్రకృతిని 'వనరు'గా మాత్రమే చూశాం. కానీ నేడు అది 'బాధితురాలు'గా మారిపోయింది. అడవుల నరికివేత, అపరిమితమైన మైనింగ్, పారిశ్రామిక వ్యర్థాల విషకౌగిలిలో భూమి ఊపిరి సలపక విలవిలలాడుతోంది. సిమెంట్ అడవుల కోసం పచ్చని ప్రాణవాయువుని ఇచ్చే అడవులను బలిపీఠం ఎక్కిస్తున్నాం. కొండలను పిండి చేసి, భూమి గర్భాన్ని తోడేసి మనం నిర్మిస్తున్న భవంతులు.. ప్రకృతి ప్రళయాల ముందు పేకమేడలని ఉత్తరాఖండ్ నుండి నేటి అకాల వర్షాల వరకు నిరూపిస్తూనే ఉన్నాయి.?ప్రస్తుత సమాజం 'వాడి పారేసే' సంస్కృతికి బానిస అయింది. మనం వాడి పారేస్తున్న ప్లాస్టిక్ భూమి పొరల్లోకి చొచ్చుకుపోయి, నేలతల్లి సారాన్ని హరిస్తోంది. సముద్ర గర్భంలో తిమింగలాల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు దొరుకుతున్నాయంటే, మన



విధ్వంసం ఎంత లోతుగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ రహిత భూమి వైపు అడుగులు వేయడం ఇప్పుడు మనకు ఇష్టం కాదు, అది మన మనుగడకు సంబంధించిన 'అవసరం' అనేది గుర్తించాలి. గ్లోబల్ వార్మింగ్ అనేది ఇప్పుడు కేవలం పుస్తకాల్లోని పదం కాదు. అడవుల్లో కార్చిచ్చు, ఎడారిలా మారుతున్న సాగు భూములు, కరిగిపోతున్న హిమానీనదాలు మన కళ్ల ముందే ఉన్నాయి. ఉష్ణోగ్రతలు ఒక్క డిగ్రీ పెరిగినా, కోట్లాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది.

ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తే, ఆ ప్రకృతి తిరగబడితే ఏ మానవ సాంకేతికత కూడా మనల్ని కాపాడలేదు అనేది సత్యం. అందుకే మనం భూమిని కాపాడటం అంటే భూమికి ఉపకారం చేయడం కాదు, మనల్ని మనం కాపాడుకోవడం. ప్రతి ఇంటిలో వాన నీటి సంరక్షణ, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, శిలాజ ఇంధనాల (పెట్రోల్, డీజిల్) పై ఆధారపడటం తగ్గించి సౌర శక్తి వైపు మళ్లడం వంటివి తక్షణమే జరగాలి. పర్యావరణ స్పృహ అనేది పాఠశాల సిలబస్‌లో మాత్రమే కాదు, ప్రతి వ్యక్తి జీవనశైలిలో భాగం కావాలి.భూమి మనకు సర్వస్వాన్ని ఇస్తోంది. ప్రతిగా మనం ఇస్తున్నది కాలుష్యాన్ని, విధ్వంసాన్ని మాత్రమే. మన ముందున్నది తక్కువ సమయం. ఈ ధరిత్రి దినోత్సవం రోజున ప్రకృతిని రక్షించుకుంటామని చేసే ప్రతిజ్ఞ, ఆచరణలోకి మారాలి. లేదంటే, రాబోయే తరాలకు మనం ఇచ్చే వారసత్వం.. ఎండిపోయిన నదులు, విషతుల్యమైన గాలి, నిస్సారమైన భూమి మాత్రమే అవుతుంది. ప్రకృతిని ప్రేమిద్దాం.. భూమిని రక్షించుకుందాం..!

# సింగరేణి పెండింగ్ బకాయిలపై స్పందించాలి..






సిఐటియు

**మందమర్రి,ఏప్రిల్22(సూర్యరేఖ)** సింగరేణి సంస్థకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)డిమాండ్ చేసింది.ఈ మేరకు బుధవారం కాసిపేట 2పిట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల28న నిర్వహించ నున్న"చలో విద్యుత్ సౌధ"కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి,లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు, విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి తెలంగాణ విద్యుత్ సంస్థల నుంచి సుమారు రూ.46వేల కోట్లు రావాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు,మంత్రులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడంతో నిరసన కార్యక్రమాలకు దిగాల్సి వస్తోందని తెలిపారు.అలాగే కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించకుండా తక్కువ నాణ్యత గల మందులు అందిస్తున్నారని విమర్శించారు. కొత్త గనులు ప్రారంభం కాకపోవడంతో కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని, కారుణ్య నియామకాల కోసం ఏర్పాటు చేయాల్సిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సూచించినప్పటికీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు .ప్రభుత్వాలు తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పుకుంటూ, సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.అలాగే మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి సర్వీసులను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను కారణంగా చూపుతూ12వ వేతన ఒప్పందం కమిటీ ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతోందని, కార్మికులకు ఇబ్బందికరమైన ఈ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా త్వరలో ఎనర్జీ సెక్టార్‌లో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు.

## ప్రాథమిక సహకార సంఘం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచులు..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి,కాసింపూర్ తాండ, గ్రామాలకు సంబంధించి బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ లు కనకరాజు,లౌడ్యరాంచందర్ నాయక్,ల చేతుల మీదుగా కాంటాను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ మల్లారెడ్డి,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,ఉపసర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు నవీన్,కనకవ్వ, రాజు,శ్రీకాంత్,స్వామి,సంధ్య,ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, కనకరాజు,విట్టల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెతో ఆటో డ్రైవర్ల అధిక చార్జీలు వసూలు..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**ఆర్టీసీ బస్సులు సమ్మె చేపట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు నిజాంపేట నుండి రామాయంపేటకు వెళ్లాలంటే అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు.చార్జీలు ఎక్కువ వసూలు చేసిన ప్రయాణికులు వెనక తగ్గేది లేదంటూ వారి ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.మరికొందరు వారి సొంత వాహనాలపై గమ్యానికి చేరుకుంటున్నారు.ఈ ఆర్టీసీ సమ్మె ద్వారా సామాన్య మానవుల పై భారం పడుతుంది.గత కొద్ది రోజులుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయడం వల్ల ఆటో డ్రైవర్లకు ఆదాయం అంతంత మాత్రానే ఉండేదని ఈ ఆర్టీసీ సమ్మెతో ఆటో డ్రైవర్లకు ఎంతో మేలు జరుగుతుందని వారు సంతోషం వ్యక్తపరిచారు.పోలీస్ అధికారుల సూచన మేరకు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేరవేరుస్తామని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఎండాకాలం సెలవులు నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలన్నారు.ఎండ తీవ్రత వల్ల ఎండ దెబ్బ తలిగే అవకాశం ఉందని పిల్లలను బయటకు పంపించకుండా ఇండ్లలోనే చదువుకునేలా చూడాలన్నారు.అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీలత,బాలమణి,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్ల ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని765డిసి రోడ్డు డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసినటువంటి ఐమాక్స్ లైట్లను బుధవారం గ్రామసర్పంచ్ చలిమేటి నరేందర్,కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...765 డీజి రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసినటువంటి ఐమాక్స్ లైట్లను మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో లైట్లను ప్రారంభించామన్నారు.ఈ లైట్లకు సహకరించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు,కు ఆర్ అండ్ బి అధికారులకు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, వార్డుసభ్యులు నాయిని లక్ష్మణ్,బండారి ఎల్లం, పంజా మీనా బాబు,కొమ్మటపుష్ప సుధాకర్, గ్రామస్తులు చంద్రశేఖర్, రమేష్,మావురం లక్ష్మణ్, ఆముదరాజు,సామల మహేష్,మీర్జా,జీడిరాములు గౌడ్,బండారి ప్రశాంత్,రాజిరెడ్డి,దేవుని రాజు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ బయట ఉన్న తోపుడు బండ్లు,రేకులు సీట్లు తొలగించుకుంటే,కఠిన చర్యలు..

మున్సిపాలిటీ నిబంధనలో హద్దు దాటితే ఎంతటి వారైనా సహించేది లేదు, మున్సిపల్ సిబ్బంది



**ఖమ్మం,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** కల్లూరు మునిసిపాలిటీలో ప్రధాన రహదారి వెంట డ్రైన్ దాటి రోడ్డు మీదికి ఏర్పాటు చేసిన రేకుల షేడ్స్, తోపుడు బండ్లు,ప్రచార బోర్డ్,లను తొలగించి పాదాచారులకు నడవడానికి ఇబ్బంది కలగకుండా చూడాలని దుకాణ యజములకు కల్లూరు టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు 200మంది షాప్ యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది.నోటీస్ అందిన 7 రోజుల్లో స్వయంగా ఆక్రమణలను తొలగించుకొని ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ మేనేజర్ నాగేశ్వర్ రావు తెలిపారు.అలాగే ప్రకటనల బోర్డులకు అనుమతి తీసుకోవాలని లేని యెడల మున్సిపాల్టీ సిబ్బందిచే వాటిని తొలగించి ఫైన్ వెయ్యటంతో పాడు మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మందమర్రి రైల్వేస్టేషన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి..

డిఆర్ఎంకు బిజెపి వినతి



**మందమర్రి,ఏప్రిల్22(సూర్యరేఖ)** పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు సంబంధించి పలు సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి పార్టీ నాయకులు సికింద్రాబాద్ రైల్వే డివిజన్ డిఆర్ఎం గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.డిఆర్ఎం మందమర్రి రైల్వే స్టేషన్‌ను బుధవారం సందర్శించిన సందర్భంగా,పట్టణ బిజెపి అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కరోనా కాలంలో నిలిపివేసిన సింగరేణి--రామగిరి ప్యాసింజర్,కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌ను మందమర్రి స్టేషన్‌లో మళ్లీ పునరుద్ధరించాలని కోరారు.అలాగే ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న టికెట్ కౌంటర్‌ను సౌకర్యవంతమైన ప్రదేశానికి మార్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దివి దీక్షితులు,మల్యాల రాజమల్లు,రోడ్డ మోహన్,పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్,శనిగరపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాదె రాములు ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించిన

ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా సంపత్ కుమార్



**కారేపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని పొలంపల్లి గ్రామ పంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో డిజిటల్ విధానంలో కూలీలకు పారదర్శకంగా మరియు సమయానికి చెల్లింపులు చేయడంలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించిన ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా సంపత్ కుమార్ ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రత్యేక చొరవ తీసుకొని,ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ముందుండిన సర్పంచ్ హేమలత బాలాజీకి(ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యులు)గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వారికి గ్రామస్తుల తరపున అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధరావత్ బద్రు నాయక్,గూగులోతు సక్రునాయక్, ఉపసర్పంచ్ సర్వన్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏవో..



**నిజాంపేట, ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల కేంద్రంలోనిసబ్ మార్కెట్ యార్డ్ లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మండల వ్యవసాయం అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేటప్పుడు రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.అలాగే వర్ష సూచనలను అనుసరించి ధాన్యం తడవకుండా తగిన చర్యలను చేపట్టాలని రైతులకు వివరించారు.వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సొసైటీ సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో పని వద్ద సౌకర్యాలు నీడ,నీరు,ఓఆర్ఎస్,మజ్జిగ,ప్యాకెట్లు అందించాలి..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజన్ రాష్ట్రవ్యాప్తంగా సర్క్యులర్ ఇష్ చేస్తూ గ్రామాలలో సర్పంచులు కార్యదర్శులు ఉపాధి హామీ పనుల దగ్గర ఈ కనీస వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా నిజాంపేట మండలం నస్కల్,నందగోకులం, గ్రామంలో ఉపాధిహామీ పనుల దగ్గర దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ ఆధ్వర్యంలో పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులపై అవలంబిస్తున్న అంశాలపైన కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ గ్రామాలలో గత ఏడు వారాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్నప్పటికీ నేటికీ ఒక్క వారం కూలీ డబ్బులు కూడా అందలేదని కూలీలు అసహనం వ్యక్తం చేశారు.మండుటెండలో పనులు చేస్తున్న ప్రభుత్వాలకు కనికరం లేదని పొట్ట తిప్పలు కోసం కూలి పని చేస్తుంటే 15రోజులలో అందియవలసిన డబ్బులు రెండు నెలలు గడుస్తున్నా కూలీ డబ్బులు రాకపోవడంపై ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యాన్ని కనుల కట్టినట్టుగా ఉందని వారన్నారు.ఒకపక్క మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగిస్తూ విబిజి గ్రామ్ జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తూ ఉపాధి కూలీల హక్కులను కాలరాసే విధంగా ఉందని ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఈచట్టాన్ని తీసుకురావడం జరుగుతుందని ఆయన తీయబెట్టారు.ఉపాధి హామీ కూలీల హక్కులను కాల రాస్తే గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో కూలీల పోరాటం చేయవలసి వస్తుందని ఆయన పిలుపునిచ్చారు .ఏది ఏమైనాప్పటికీ ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు కూలి వేతనాలు అందించాలని లేనిపక్షంలో ధర్నాలకు రాస్తరోకోలకు దారితీసే అవకాశం ఉంటుందని ఆయన పునరుద్ఘాటిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,మేటు కరుణాకర్,ఉపాధి కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా 3రోజులపాటు శ్రీనల్లపోచమ్మ, తుల్జాభవాని దేవాలయ వార్షిక మహోత్సవాలు..





**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్22(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధి సంజయ్ నగర్ ప్రాంతంలోని 2బి.హెచ్.కె.వెనుకలో కొలువై ఉన్న శ్రీ నల్లపోచమ్మ,తుల్జా భవాని దేవాలయం వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయని దేవాలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు.శ్రీ నల్లపోచమ్మ,తుల్జాభవాని దేవాలయ వార్షిక మహోత్సవ కార్యక్రమాలు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీవిశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ షష్ఠి,సప్తమి,అష్టమి అనగా 22నుండి 25 వరకు త్రయాన్నిక దీక్షా కార్యక్రమాలు జరుగునని పేర్కొన్నారు.ఆలయకమిటీ సభ్యులు ఉత్సవ కార్యక్రమాలను వివరిస్తూ 22న ఉదయం గణపతి పూజ,పుణ్యవచనం,రక్షాబంధనం ,దీక్షాదారణ,అంకురారోపణ, మండపారాదన,సాయంత్రం హోమగుండ ప్రవేశం,గణపతి, లక్ష్మిగణపతి,నవగ్రహ,దుర్గా హోమాలు,జయాది హోమాలు,నీరాజన మంత్ర పుష్పాములు,తీర్థప్రసాద వితరణ ఉంటాయన్నారు.23న ఉదయం గణపతి పూజ,కర్మణ పుణ్యవచనం,మండప పూజ,దుర్గా సూక్తిపారియణ, మహాలింగార్చన,శ్రీచక్రార్చన,సాయంత్రం గణపతి,లక్ష్మిగణపతి,నవగ్రహ నక్షత్ర,దుర్గా సహిత ఆలయ దేవతా హోమాలు జయాది హోమాలు,నీరాజన మంత్ర పుష్పాములు,తీర్థప్రసాద వితరణ ఉంటాయని,అలాగే చివరి రోజు 24న ఉదయం గణపతి పూజ,కర్మణ పుణ్యవచనం,విశేష అభిషేకం, అలంకరణ, పూర్ణాహుతి,కలశోద్యాసన,కుంబాభిషేకం,బలిహరణ,తీర్థప్రసాద వితరణ,వేద ఆశీర్వచనం,సాయంత్రం అమ్మ వారి ఊరేగింపు,25న శనివారం మధ్యాహ్నం 1.01గం.లకు అన్న ప్రసాదము వితరణ ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.మొదటి రోజు పూజ కార్యక్రమాలలో జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.పరిసర ప్రాంతాల భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని మనవి చేస్తున్నమని తెలిపారు.

## పోచమ్మగడ్డలో పోలీసుల తనిఖీలు:

**ఆవుల అక్రమ రవాణా బట్టబయలు..ఇద్దరిపై కేసు నమోదు**



**బెల్లంపల్లి,ఏప్రిల్22 (సూర్యరేఖ)** తాళ్ళగురిజాల: పోచమ్మగడ్డ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో ఆవుల అక్రమ రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. బుధవారం ఉదయం సుమారు 07గంటల సమయంలో అనుమానాస్పదంగా అతివేగంగా వెళ్తున్న మహేంద్ర బొలెరో వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు.తనిఖీలో వాహనంలో ఏడు ఆవులు,ఒక కోడె దూడను పరిమితికి మించి కుక్కి,వాటికి త్రాగునీరు మేత లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు.వాహన డ్రైవర్‌ను విచారించగా రామటెంకి పరమేష్‌గా గుర్తించారు.అతనితో పాటు గౌస్ ఖాన్ కలిసి చింతలమానపల్లి సంతలో ఆవులను కొనుగోలు చేసి సిద్దిపేటకు తరలిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు వెంటనే వాహనాన్ని పశువులను స్వాధీనం చేసుకుని సమీప గోశాలకు తరలించారు. ఈ ఘటనపై జంతు హింస నిరోధక చట్టాలు గోవుల సంరక్షణ చట్టాల ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభం--అప్పాయిగూడెం గ్రామంలో ప్రజలకు ఊరటనిచ్చిన కార్యక్రమం..



**కారేపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం చలివేంద్రం ప్రారంభి ంచార. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అభివృద్ధి అధికారి (డిపో),గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈఈ (ఆర్ బ్ల్యూఎస్ ఈఈ), మండల పరిషత్ అధికారి (ఎంపీఓ),ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ,జేఈ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్,కార్యదర్శి కృష్ణవేణి,ఉపసర్పంచ్ ఎట్టి సంధ్య రాణి,సింగరేణి మండల సర్పంచుల అధ్యక్షుడు రంజిత్, మండలంలోని ఇతర సర్పంచులు మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ... మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని తాగునీరు అందించే చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించిన సర్పంచ్ దండు ప్రవీణ్, కార్యదర్శి కృష్ణవేణి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.గ్రామ ప్రజలు కూడా ఈ చలివేంద్రం ద్వారా వేసవిలో తాగునీటి సమస్య తగ్గుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఈనెల 25వ తేదీన కల్వకుంట్ల కవిత ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి..




**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్22 (సూర్యరేఖ)** తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం నాయకులు వరికుప్పల గంగాధర్ పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ...ఈనెల 25వ తేదీన హైదరాబాదు లో జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు ప్రజలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.తెలంగాణ అమరవీరుల ఆశయాల ను నెరవేర్చడానికి,రాష్ట్ర సంపూర్ణ వికాసం కోసమే కవితక్క నూతన పార్టీని ఏర్పాటు చేస్తున్నారని వరికుప్పల గంగాధర్ పేర్కొన్నారు.రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలకు రాజకీయంగానే కాకుండా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోనూ ఈ పార్టీ అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక కవితక్క సభకు పట్టణ ప్రజలు,యువత స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని వరికుప్పల గంగాధర్ కోరారు

## నందిగామలో పశువైద్య శిబిరం..




**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం పశుసంవర్ధక మరియు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఫర్టిలిటీ మరియు ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్ఎండి)టీకా శిబిరాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా డా.మణికుమార్ మాట్లాడుతూ...వేసవి కాలంలో 40--43డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున పౌల్ట్రీ డెయిరీ రంగాలపై తీవ్ర ప్రభావం పడుతున్నదని తెలిపారు.పశువులకు వేడి ప్రభావం (హీట్ స్ట్రోక్)తగ్గించేందుకు గన్నీ సంచులతో కప్పి వాటిపై నీరు చల్లడం ద్వారా1--3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత తగ్గించవచ్చని సూచించారు. అదేవిధంగా,నీడలో ఉంచడం మరియు ఎల్లప్పుడూ తాగునీరు అందుబాటులో ఉంచడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ స్వప్న రమేష్,కార్యదర్శి యాదవలక్ష్మి,ఉపసర్పంచ్ అంజిరెడ్డి,వార్డు సభ్యులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నల పేరుతో ఉచిత అంబలి పంపిణీ..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో పాతూరి రజిని మహమ్మద్ అమీనా బేగం ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ ఆవరణలో వారి యొక్క తల్లిదండ్రుల పేరు పైన అంబలిని పంపిణీ చేయడం జరిగింది.ఈ అంబలి పంపిణీ కార్యక్రమం ప్రతిరోజు స్కూలు గేటు ఆవరణలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఎండాకాలంలో అధిక ఎండలు దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు పిల్లలకు అందరికీ అంబలి పంపిణీ చేసే కార్యక్రమం చేయడం వల్ల ప్రజల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాతూరి రజిని, మహమ్మద్ అమీనాబేగం,వార్డు మెంబర్ రేణుక,సులేమాన్ ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు..



**మందమర్రి ,ఏప్రిల్22 (సూర్యరేఖ)**వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మామిడిగట్టు గ్రామ సర్పంచ్ సుంకరి దివ్యసతీష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ తండ్రి సుంకరి రంగన్న జ్ఞాపకార్థంగా మందమర్రి మండల రూరల్ ఆటో స్టాండ్ వద్ద ఈచలివేంద్రాన్ని బుధవారం ప్రారంభిం చారు.దూర ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వచ్చే ప్రయాణికులు ఆటో స్టాండ్ వద్ద తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఈచలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు.అలాగే అవసరం లేకుండా ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వేసవి ముగిసే వరకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శానగొండ రాజన్న,గడ్డపు సత్యనారాయణ గౌడ్,నిమ్మల వెంకటేశ్వర్,దుర్గం సుధాకర్,అల్లి మల్లేష్,నల్లూరి మల్లేష్,మహేష్, రాజన్న, సత్తన్న,శ్యామ్,నర్సింగ్, నైతం శ్రీనివాస్,సాగర్, బాలు,శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి పదవి విరమణ కార్యక్రమం..





**మేడ్చల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అవంగపురం లక్ష్మిదేవి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి,పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్,పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి,వైస్ చైర్ పర్సన్ మేకల రజితదేవేందర్ రెడ్డి,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... అవంగపురం లక్ష్మిదేవి వ్యాయమ ఉపాధ్యాయురాలుగా పూడూరు,జీడిమెట్ల, శ్రీరంగవరం గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేశారని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ క్రీడల్లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఎంపికయేందుకు కృషి చేశారని తెలిపారు.విద్యార్థులను శారీకంగా, మానసికంగా తయారు చేయడంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మిదేవి కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అనంతరం పలువురు ఉపాధ్యా యులు,పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించా రు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రజిత,హెచ్ఎం రాజశేఖర్,కౌన్సిలర్లు ఓం ప్రకాష్ గౌడ్,దాది నర్సింహా,చిన్నోళ్ల భాస్కర్,సద్ది సురేష్ రెడ్డి,పూర్వ విద్యార్థులు,మాజీ సర్పంచ్ బాబుయాదవ్ ,శ్రీకాంత్, విద్యార్థులు,దితరులు పాల్గొన్నారు.

# టెండర్ ప్రక్రియను వేగవంతం చేయడం పట్ల కార్మిక సంఘాలు హర్షం..

సెక్యూరిటీ గార్డుల సమస్యలపై సానుకూల స్పందన..
పోరాటాన్ని తాత్కాలికంగా విరమించాలని నిర్ణయం..

**మందమర్రి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** సింగరేణి ఎస్ అండ్ పిసి విభాగంలో పనిచేస్తున్న 213మంది ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలపై అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి టెండర్ ప్రక్రియను వేగవంతం చేయడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మందమర్రి డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని,ఎలాంటి షరతులు లేకుండా వారిని యథావిధిగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత 16రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు నిర్వహించారని తెలిపారు.ఈ పోరాటంలో భాగంగా జీఎం,నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లను కలిసి 213మంది కార్మికుల సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు.అనంతరం సిఐటియు నాయకులు దూలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,ఉపాధ్యక్షులు సంకె రవి తదితరులు అధికారులను కలిసి చర్చలు జరిపారు.ఈ చర్చల సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేసి కార్మికులందరిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని




హామీ ఇచ్చినట్లు తెలిపారు.జీఎం ఇచ్చిన హామీపై నమ్మకంతో సిఐటియు నాయకత్వం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, పోరాటాన్ని తాత్కాలికంగా విరమించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.అధికారులు ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులందరికీ న్యాయం చేయాలని కోరారు. అలాగే ఈ సమస్యపై స్పందించి మద్దతు తెలిపిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రికి కార్మికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ సమస్యలపై జేఏసీ ఆధ్వర్యంలో డీఆర్ఎంకు వినతి



**మందమర్రి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**మందమర్రి రైల్వే స్టేషన్‌ను బుధవారం సందర్శించిన రైల్వే డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం)కు స్థానిక సమస్యలపై బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ ఈ వినతిపత్రాన్ని అందజేసి పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు.రైల్వే గేట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జి పనులు గత ఐదేళ్లుగా పూర్తి కాలేదని, మూడో లైన్ నిర్మాణంతో గేట్ మూసివేయడం వల్ల నార్లాపూర్,రామకృష్ణాపూర్,మందమర్రి ప్రాంతాల ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అండర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా రామగిరి ప్యాసింజర్, కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (తెలంగాణ),సింగరేణి ప్యాసింజర్ రైళ్లను మందమర్రి స్టేషన్‌లో నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని మూడో లైన్ వరకు కాకుండా నాలుగో లైన్ మీదుగా పూర్తిగా నిర్మించాలని సూచించారు.కొత్తగా నిర్మిస్తున్న రైల్వే స్టేషన్‌లో వికలాంగులు,వృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని,టికెట్ బుకింగ్ కౌంటర్లను ఇరువైపులా ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే ప్రయాణికుల కోసం త్రాగునీరు,మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం పై సమస్యలను సామాజిక దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని నాయకులు డీఆర్ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు బుర్ర ఆంజనేయులుగౌడ్,బండి శంకర్ గౌడ్,పెద్దపెల్లి శశికుమార్,దురిశెట్టి శ్రీనివాస్,రామ్ శ్రీనివాస్, పెద్దపెల్లి సాహిత్,మద్దుల ప్రదీప్,కొలిపాక రమేష్, అరకటి శ్యాంసుందర్,ఆ ఇళ్ల లక్ష్మణ్,మాయ తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో



**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మా ప్రధాని నరేంద్రమోదీపై చేసిన 'టెర్రరిస్ట్' వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం సాయంత్రం రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో రామంతాపూర్ మెయిన్ రోడ్ వద్ద మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మల్లికార్జున ఖర్గే చేసిన వివదాస్పద వాక్యాలను వెనక్కి తీసుకొని మా మోడీకి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్,ముత్తినేని జగదీష్,తాళ్ల బాలకృష్ణగౌడ్, కొంపల్లి ఉపేందర్, చంద్రమౌళి,ఊరా నాగేష్ గుప్తా,గోసుల మధు, దర్శనల సుధాకర్,పలుగుల అంజయ్యపటేల్, శైలేందర్,మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,చింతకింది ప్రవీణ్, భారత్,రాజునాయక్,తమ్మలి రవి,ముఖేష్, పర్వతాలు మరియు మహిళా నాయకురాలు బండి పద్మ,అంబాటి భాగ్యలక్ష్మి, సువర్ణాషిండే, వీణ, సాధినేని గీత,కొండేరు శ్రావంతి,సుధా, కీర్తి,లావణ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు మృతిపై హర్షనాయక్ సంతాపం..



**సింగరేణి,ఏప్రిల్22(సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1935జూన్ 23న గుంటూరులో జన్మించిన భాస్కరరావు 1978లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన గొప్ప నాయకుడని గుర్తుచేశారు.ప్రత్యేకంగా నందమూరి తారక రామారావు అమెరికాకు వెళ్లిన సమయంలో కొంతకాలం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర పరిపాలనలో తన అనుభవాన్ని చాటారని అన్నారు.భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొంటూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు గుగులోత్ హర్షనాయక్ తెలిపారు.

## తెలంగాణ రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి..

రైతు సంఘం మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి కందాల రమేష్

**మరిపెడ,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి కందాల రమేష్ అన్నారు.బుధవారం ఆయన మరిపెడ మండలం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఏప్రిల్ 23 నుండి 25వరకు రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని అన్నారు.రాష్ట్ర మహాసభలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకొని రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభలో దోహదపడతాయని అన్నారు.రబి సీజన్ లో వేసిన మొక్కజొన్నలను జిల్లాలో అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.మొక్కజొన్న క్వింటాకు2400 మద్దతు ధరతో పాటు బోనస్ 330రూపాయలు మొత్తం కలిపి కింటాకు2730 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎండల తీవ్రతను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల దగ్గర టెంటు కనీస సౌకర్యాలు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సాదా బాయి నామ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి భూభారతి ద్వారా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం..




**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ(ఎకో) క్లబ్ ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెమిస్ట్రీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోస్టర్ ప్రజంటేషన్‌లు ద్వారా పర్యావరణ పరిరక్షణ,నీటి సంరక్షణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు,పునరుత్పాదక శక్తి వినియోగం వంటి అంశాలను సృజనాత్మకంగా చిత్రాలని ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,విద్యార్థులను అభినందిస్తూ,"ధరిత్రీ దినోత్సవం మనందరికీ ప్రకృతి పట్ల బాధ్యతను గుర్తు చేస్తుందనీ,ప్లాస్టిక్ వినియోగాన్ని కళాశాలలో నిషేదిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు.వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ,ఎకో క్లబ్ కన్వీనర్ కె.గీత, ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా.ఆర్ చంద్రసాగర్,జంతు శాస్త్ర అధ్యాపకులు పి.అనురాధ, డా.జి. తిరుపతయ్య, స్రవంతి,అనుష,తదితరులు పాల్గొన్నారు.

## చల్ల నరసింహారెడ్డిని కలిసిన షేక్ జహంగీర్



**జల్ పల్లి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** డిసిసి అధ్యక్షుడు, టియు ఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసిం హారెడ్డిని వారి నివాసంలో జిహె చ్ఎంసి జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షేక్ జహంగీర్ జల్ పల్లి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని చల్ల నరసింహారెడ్డిని కోరారు.స్పందించిన ఆయన జల్ పల్లి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి ఐఎన్టియుసి అధ్యక్షుడు నవీన్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అరుణ గోదాం అక్రమమా. లేక సక్రమమా.






**మేడ్చల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో నిర్మాణం కొనసాగుతున్న అరుణ గోదాం అక్రమమా.? సక్రమమా.? అనేది మున్సిపాలిటీ అధికారులు తేల్చలేకపోతున్నారని స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతున్న టౌన్ ప్లానింగ్,మున్సిపాలిటీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.ప్రజల కళ్లము ందే భారీ కట్టడాలు వెలుస్తున్నా, పురపాలకశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక భారీ స్థాయిలో అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పురపాలక సంఘం పరిధిలో అదనపు అంతస్తులు, నిబంధ నలకు విరుద్ధమైన షెడ్లు, భవన నిర్మాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి.వీటిపై ఫిర్యాదులు అందినప్పుడు పురపాలక శాఖ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారిణి కేవలం 'నోటీసులు ఇచ్చాం'అని కాలయాపన చేస్తున్నారే తప్ప ,క్షేత్రస్థాయిలో కూల్చివేతలు లేదా సీజ్ చేసిన దాఖలాలు లేవు అని స్థానిక ప్రజలు తెలియజే శారు.అధికారుల ఈ మౌనం అక్రమార్కులకు వరంగా మారిందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

**అరుణ గోదాం నిర్మాణంపై సర్వత్రా అనుమానాలు..**

ఎల్లంపేట పురపాలక పరిధిలో నిర్మిస్తున్న అరుణ గోదాం నిర్మాణం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. ఈ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని స్వయంగా అధికారులే సమాచార హక్కు చట్టం కింద వెల్లడించడం గమనార్హం..అనుమతులే లేనప్పుడు ఆ నిర్మాణం అంత భారీగా ఎలా కొనసాగుతోంది.? అధికారుల అండదండలు లేకుండా ఇది సాధ్యమేనా.?అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో నిర్మిస్తున్న గోదాంలు,అదనపు అంతస్తులపై,అక్రమ నిర్మాణా లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..



ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్
వీరారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**మరిపెడ,ఏప్రిల్22(సూర్యరేఖ)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని,రైతుల కళ్లల్లో సంతోషం,వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన ఆయన మరిపెడ మండలంలోని వీరారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదర్శ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారం మోపకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క ధర పెంచకుండా ప్రజలకు సంక్షేమాలు అందిస్తున్నారని తెలిపారు.ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389,సాధారణ రకానికి 2369 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు.ధాన్యానికి మద్దతు ధర పలకాలంటే ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.వెను వెంటనే కాంటాలు వేయాలని,రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వానికి రైతులు,ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో దంటకుంట తండా సర్పంచ్ గుగులోత్ అరుణ సోమానాయక్, వీరారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర నవీన్ యాదవ్,ఏపీఎం అలివేలు మంగమ్మ,సిసి మల్లేశం, ఆదర్శ గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు సుభద్ర,వివోఏ సువర్ణ,సెంటర్ ఇన్చార్జ్,నాయకులు గోపి,మహేష్,విజయ్,మంగీలాల్,గణేష్,వెంకన్న, రైతులు ,కార్యకర్తలు, గ్రామ స్తులు తదితరులు ఉన్నారు.

# శ్రీజగదాంబ మాత సంత్ సేవలల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసిన గిరిజన సోదరులు..

**శివంపేట,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** శివంపేట మండలశీలోని భీమ్లాతాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీశ్రీ జగదాంబ మాత మరియు శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు మండల ప్రజా ప్రతినిధులు గిరిజన సోదరుల సమక్షంలో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...శ్రీజగదాంబ మాత,శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం శ్రీసేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఈనెల29 తేదీ బుధవారం నుండి మే01 తేదీ శుక్రవారం వరకు వివిధ పూజా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు .ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మూడు రోజులపాటు అన్నప్రసాద విస్తరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమా న్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్,జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,శివంపేట మండలం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణగౌడ్,నర్సాపూర్ ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్రామిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగౌడ్,భీమ్లాతండా మాజీ ఉపసర్పంచ్ విట్టల్ నాయక్,గిరిజన సోదరులు భీమ్లా,రవిభాస్కర్ దేవేందర్,మరియు శ్రీజగదాంబ మాత శ్రీసేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## జల్ పల్లి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)



సినిమా యాక్టర్ గబ్బర్ సింగ్ రమేష్ ను శ్రీరామకాలనీ ఎంఐఎం నాయకుడు ఘనాటే రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంఐఎం అధ్యక్షునిగా నియమితులైన రాజును గబ్బర్ సింగ్ రమేష్ అభినందించారు.

## మే1నుంచి జూన్7వరకు జిల్లాలో వేసవి క్రీడా శిబిరాలు..



**మంచిర్యాల,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(ఎస్ఏటిజి),హైదరాబాద్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2026సంవత్సరానికి సంబంధించిన వేసవి క్రీడా శిబిరాలు మే1నుంచి జూన్ 7వరకు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.జిల్లాలో గ్రామీణ,పట్టణ స్థాయిలో ఈ శిబిరాలు ఏర్పాటు చేయబడతాయని,గ్రామీణ ప్రాంగణాల్లో మొత్తం 14క్రీడా శిబిరాలు ఉచితంగా నిర్వహించనుండగా,పట్టణ ప్రాంగణాల్లో నిర్వహించే శిబిరాలకు నిర్ణయించిన ఫీజులు వసూలు చేయనున్నారు.క్రీడాకారులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుని,ఏప్రిల్ 24నుంచి ఫీజులు చెల్లించవచ్చని తెలిపారు .క్రీడా శిబిరాల నిర్వహణకు అర్హత గల సీనియర్ క్రీడాకారులు,జాతీయ స్థాయి కోచ్లు, బి.పీ.ఇడ్, పి.ఇ.డి అభ్యర్థులు ఏప్రిల్ 25లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎంపికైన వారికి గ్రామీణ స్థాయిలో రూ.5,000,పట్టణ స్థాయిలో రూ.7,500 గౌరవ వేతనం అందజేయ నున్నారు. అథ్లెటిక్స్,బ్యాడ్మింటన్,క్రికెట్, స్విమ్మింగ్,చెస్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ,యోగా వంటి మొత్తం 35 క్రీడా విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.క్రీడల వారీగా రూ.100నుంచి రూ.600వరకు ఫీజులు నిర్ణయించారు.శిబిరాల నిర్వహణకు అవసరమైన క్రీడా సామగ్రిని జిల్లా యువజన,క్రీడలశాఖ అందజేస్తుందని అధికారులు తెలిపారు .మరిన్ని వివరాలకు జిల్లా క్రీడల అధికారి కార్యాలయం ఫోన్ నంబర్ 9963539234ను సంప్రదించాలని సూచించారు.

## మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం



**మేడ్చల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** మేడ్చల్ డివిజన్ అధ్యక్షులు జల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమని తీవ్రంగా విమర్శించారు.భారత ప్రధానిని ఒక టెర్రరిస్ట్ అని అనడం,వారిని అవమానించడం దేశానికి అవమానకరమని పేర్కొన్నారు.ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని గౌరవంతో చూస్తున్న ఈ సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.దీనిపై ప్రతి ఒక్క భారత పౌరుడు స్పందించాలని, మల్లికార్జున ఖార్గేను వెంటనే కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్,చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్,ఉపాధ్యక్షులు మైసరి రాజు,సర్వేశ్వర్ రెడ్డి,కార్యదర్శి బండి విష్ణు మూర్తి,సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి,మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా,నాయకులు వంశీధర్ రెడ్డి,మహేష్,చీర్ల సత్యనారాయణ, నాగరాజు,పద్మ,శ్రీపాల్ రెడ్డి,రతన్ రాథోడ్,సందీప్ రెడ్డి,నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి టీచర్లకు అండగా ప్రభుత్వం..





ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

**మరిపెడ,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని,వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు స్మార్ట్ ఫోన్లను అందజేస్తున్నామని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో 99రోజుల ప్రజాపాలన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎం.ఎల్లమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు, మరిపెడ తహశీల్దార్ కొండపల్లి కృష్ణవేణి ఆధ్వర్యంలో 22లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చిన్నారుల పోషణ,ఆరోగ్యం,ప్రాథమిక విద్య అభివృద్ధికి అంగన్వాడి టీచర్లు చేస్తున్న సేవలు అమూల్యమని కొనియాడారు.అంగన్ వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తున్నదన్నారు.ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు.అంగన్వాడి టీచర్లు కూడా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంపీఓ సోమలాల్ నాయక్,ఆర్ఐ శరత్ చంద్ర,ఏసిడిపిఓ తేజ కళ్యాణి,సూపర్వైజర్లు, రాజ్యలక్ష్మి,ఉషారాణి,రాణి,శ్రీలత,పద్మ,సుధా,శ్రీదేవి, కవిత,మంగాదేవి,అంగనవాడి టీచర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి..









ప్రజల గుండెల్లో చెరగని ముద్ర..

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్, ఇంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** మాజీ మంత్రి,దివంగత ఎమ్మెల్యే పట్లోళ్ల ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్, ఇంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ డైరిఫామ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో కార్తీక్ రెడ్డి పాల్గొని తన తండ్రి ఇంద్రారెడ్డి చిత్రపటానికి స్థానిక మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ,పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,పోరెడ్డి ధర్మారెడ్డి,లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. ..ఇంద్రారెడ్డి ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు.తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందని తెలిపారు.తమ కుంటుంబానికి రాజకీయ జీవితాన్నిచ్చిన రాజేంద్రనగర్ ప్రాంత ప్రజలకు తుదిశ్వాస వరకూ సేవ చేస్తామని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.తన తండ్రి ఇంద్రారెడ్డిపై ప్రజల చూపించిన ఆదరాభిమానాలే తమకు కొండంత బలాన్నిస్తున్నాయన్నారు .రాజేంద్రనగర్ ప్రాంత ప్రజల ఆదరణను ఎప్పటికీ మరువలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతూనే ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డిధర్మారెడ్డి,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,శీలం తిరుపతిరెడ్డి ,రాఘవేందర్ యాదవ్,హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిట్టిగారి నరేందర్ రావు,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్,జాలిగం చిత్తారి,డి. రమేష్ ముదిరాజ్,ఎర్రోళ్ల యాదయ్య,సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మమ్మద్ జహీరుద్దీన్,ఎడ్లకాడి సూర్యం,జీవన్ దాస్,కోరని రవీందర్,పచ్చ శ్రీనివాస్,రాజేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఎంసిపిఐయు పార్టీ సంపూర్ణ మద్దతు..

కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి..

మంచిర్యాల జిల్లా కమిటీ

**బెల్లంపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమ్మెకు మద్దతుగా బెల్లంపల్లి కొత్త బస్టాండ్ ముందు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెలోకి వెళ్లాల్సిన పరిస్థితి రావడానికి రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరే కారణమని విమర్శించారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులకు జీతాలు పెంచుతూ,ప్రజలకు సేవలందించే కార్మికులకు పిఆర్సి బకాయిలు ఇవ్వకపోవడం ద్వంద్వ విధానమని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి కార్మికుల సమస్యలను సానుభూతితో పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఆర్టీసీ సమ్మెల సమయంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,ప్రస్తుతం కూడా అదే పరిస్థితి పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**డిమాండ్లు..**

ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి,యూనియన్లను పునరుద్ధరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి ,వేతన సవరణ (పిఆర్సి)బకాయిలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి, ఎలక్ట్రిక్ బస్సుల పెంపును ఉపసంహరించాలి, ఆర్టీసీ కార్మికుల అన్ని డిమాండ్లను మానవతా దృక్పథం తో పరిష్కరించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని పార్టీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,పోలోజు రామకృష్ణ, తోగరి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.




## పేదల ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు..



**శివంపేట,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**నర్సాపూర్ నియోజకవర్గశీ శివంపేట మండలశీలోని లింగోజిగూడ తాండ చెందిన నునావత్ బిఖ్యడలక్ష్మి దంపతులకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ.5లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కల పూర్తి నిర్మాణాన్ని నెరవేర్చుకోవడం జరిగింది.బుధవారం గృహప్రవేశ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ పాల్గొని వారికి పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత పది సంవత్సరాల కాల పరిధిలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇయ్యలేని పరిస్థితి,అలాంటి దౌర్భాగ్య స్థితి బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మాచినూరి శ్రీశైలం యాదవ్, మన్నె శ్రీనివాస్,రుప్ల తండా సర్పంచ్ కిషన్ నాయక్,లక్ష్మణ్ నాయక్,మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్,మంతూర్ రమేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,పిల్లి అంజయ్య,మాజీ యూత్ అధ్యక్షులు పిల్లి నరేష్,బంజారా సోదరులు రాజునాయక్,మాలోతు నంద,సౌమ్య,చందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేట మండల కేంద్రంలోని బడిబాట కరపత్రశీ ఆవిష్కరణ..

శివంపేట సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్




**శివంపేట,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి కరపత్రాన్ని శివంపేట సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."ప్రవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు"అనే నివేదాన్ని ముందుకు తీసుకువచ్చారు.అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ వార్డు సభ్యులు,ముయ్యడ్డి సింహం,దొడ్ల అశోక్,హైస్కూల్ హెడ్మాస్టర్, సాహోఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెడిసిటీ హాస్పిటల్,ఘనపూర్,మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

గ్రామ సర్పంచ్-రాజపేట వెంకటేశ్వర్,

ఉపసర్పంచ్,వార్డు సభ్యులు




**శివంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఈనెల 23తేదీ గురువారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది.ఈ వైద్య శిభిరంలో బీపీ,షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు, వరిబీజము, బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల,గుండె సంబంధిత వ్యాధులు, నరాల సంబంధితవ్యాధులు, మూత్రపిండాల సమస్యలు, ఏమైనా యాక్సిడెంట్లో వేసిన రాడ్లు,అన్ని రకాల ఆపరేషన్స్,ను,ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించే గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని "ఆరోగ్యమే- మహాభాగ్యము " అనే నినాదాన్ని అందరూ గుర్తించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండడానికి ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఇట్టి అవకాశాన్ని శివంపేట గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు

## ఘనంగా భగవత్ రామానుజాచార్యుల 1009 జయంతి వేడుకలు..

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)**భగవత్ రామానుజాచార్యుల వారి 1009వ జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ ఎన్ఎఫ్ సి రామానుజ కూడలిలో స్వామి విగ్రహం వద్ద బుధవారం అభిషేకాది కైంకర్యాలు వైభవంగా జరిగాయి.జగద్గురువుల ఆరాధనా ఉత్సవంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.అనంతరం స్వామివారి నివేదిత ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భగవత్ రామానుజాచార్యులు11వ శతాబ్దపు గొప్ప భారతీయ తత్వవేత్త,సంఘ సంస్కర్త మరియు విశిష్టాద్వైత సిద్ధాంత స్థాపకుడని, కులమతాలకు అతీతంగా అందరికీ భక్తి మార్గాన్ని,ఈశ్వరారాధనను బోధించారని కొనియాడారు.సామాజిక సమానత్వం కోసం,ఆలయ ప్రవేశం కోసం పోరాడి,భగవంతుని ముందు అందరూ సమానులేనని చాటిచెప్పిన మహనీయుడని అన్నారు.డా.ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రభుదాస్,శ్రీనివాస్ రెడ్డి,అంజయ్య, వంజరి ప్రవీణ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నాచారం పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి మేరకు హైడ్రా కమిషనర్ హామీ



**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** నాచారం డివిజన్లో ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రధాన సమస్యలలో ఒకటి దోమల సమస్య నాచారంలోని రెండు చెరువులలో పేరుకుపోయిన గుర్రపుడెక్క,మరియు వ్యర్థ రసాయన జలాలతో కూడిన కూడిక ఏర్పడడం ఈ సమస్య పరిష్కారానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇప్పటికే రూ.30కోట్ల నిధులతో హెచ్ఎంటీనగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు నిధులు మంజూరు చేయించగా,త్వరలో ఆపనులు ప్రారంభం కానున్నాయి.అదేవిధంగా పటేల్ కుంట చెరువు పరిస్థితి కూడా దయనీయంగా మారి,పూర్తిగా గుర్రపుడెక్క,పూడికతో నిండిపోయిన నేపథ్యంలో,ఈ చెరువును కూడా సుందరీకరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసి విన్నవించారు.చిన్న చెరువు కావడంతో తక్కువ వ్యయంతోనే పనులు పూర్తి చేయవచ్చని వివరించారు.ఈ విషయంపై సానుకూలంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు.త్వరలోనే పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సర్పంచ్ దయాకర్ గౌడ్



**కొల్చారం,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామసర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పులబోయిన నర్సమ్మ,స్వామి సర్పంచును,పాలకవర్గం,గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్,ఉపసర్పంచ్ గుండు నాని,మాజీ సర్పంచ్ గడ్డమీది నర్సింలు,సెక్రటరీ అరుంధతి,హౌసింగ్ ఏఈ సుష్మా,టీ.ఏ సుదర్శన్, వార్డు మెంబర్లు నాయికోటి మహిపాల్,చాకలి అశోక్,చిట్యాల రవి,జలగం సంతోష్,బుట్ట శ్రీనివాస్, సగినాల రాకేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండలంలో 5వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..



**చెన్నూర్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**భీమారం మండలంలోని 5వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మి పున్నం చందు ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ...ఇంతకు ముందు పలుమార్లు సీసీ రోడ్డు కోసం ప్రయత్నించినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు.ప్రస్తుతం సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పనులు ప్రారంభించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు అనూష నరేశ్,పంచాయతీ కార్యదర్శి మల్లేష్, తిరుపతి తదితరులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భీమారం మండలంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ..





**చెన్నూర్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** డిఆర్డిఓ భీమారం మండలంలోని భీమారం,బూరుగుపల్లి,నర్సింగాపూర్,కాజిపల్లి గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనులను బుధవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కూలీలు రోజుకు 307వరకు వేతనం పొందేలా పనులు చేయాలని సూచించారు. అలాగే వేసవి దృష్ట్యా ఉదయం6 గంటలకు పని ప్రారంభించి10గంటలకే ముగించాలని ఆదేశించారు.కూలీలకు తాగునీరు, షెడ్‌నెట్ సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అదనంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని తెలిపారు.ఇదే సందర్భంగా దాంపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కూడా పర్యవేక్షించారు.

## భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలపై ఆగ్రహం..

బాల్క సుమన్‌పై వ్యాఖ్యలు ఖండించిన స్థానిక నాయకులు..




**చెన్నూర్.ఏప్రిల్22(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలో నిన్న కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ శాసనసభ్యుడు బాల్కసుమన్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక నాయకులు తెలిపారు.బాల్కసుమన్ హయాంలో చెన్నూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసిందేనని అన్నారు.భీమారం కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.భూర్గుపల్లి నుండి దాంపూర్ వరకు రహదారి పనులకు అనుమతులు వచ్చినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, నర్సింగాపూర్‌లో విద్యుత్ ఉపకేంద్రం,ఆరెపల్లి నుండి సుద్దాల వరకు రహదారి వంటి పనులు కూడా నిలిచిపోయాయని తెలిపారు.భీమారం మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు గతంలో ప్రారంభమైనప్పటికీ వాటిని ప్రస్తుత ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటుందని ఆరోపించారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికల కోసం బిజెపి నాయకులు నామినేషన్..



**కామారెడ్డి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** కామారెడ్డి పురపాలక సంఘం కోఆప్షన్ ఎన్నికల సందర్భంగా గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీకాటిపల్లి వెంకటరమణరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రజాప్రతినిధుల కోటా కోసం మాజీ కౌన్సిలర్ లు పెద్దబోయిన ప్రవీణ్,హన్మడ్ల మానస,విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి,మైనారిటి కోఆప్షన్ సభ్యులుగా షైక్ వసీమ్,నసీమ్ భేగంలు నామినేషన్ దాఖలు వేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


## పాఠశాలను సందర్శించి విద్యార్థుల వసతులపై ఆరా తీసిన కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రభుత్వ విద్యాసంస్థలు,వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.బెల్లంపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన వంటశాలలు, మెనూ అమలు,ఆహార నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్,వారి ప్రతిభను అభినందించారు.పాఠశాలల్లో పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ, విద్యార్థుల ఆరోగ్యం,సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం అస్సలు సహించబోమని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు సొంఢ్రి ధర్మపురికి ఘనంగా నివాళులర్పించిన

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** రామంతాపూర్ నివాసి వి.ఎస్.టి.కంపెనీ ఉన్నతాధికారి,రామంతాపూర్ లో తెలంగాణ ఉద్యమానికి తొలి శ్రీకారం చుట్టిన ప్రముఖ ఉద్యమకారుడు సొంఢ్రి ధర్మపురి దశదిన కర్మ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్. వి.ఎస్.ఎస్.ప్రభాకర్ పాల్గొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...సొంఢ్రి ధర్మపురి తెలంగాణ మలిదశ ఉద్యమంలో రామంతపూర్ ప్రాంతం నుండి చేసిన సేవలను,ఆయన పోషించిన కీలక పాత్రను ప్రశంసించారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి ఉద్యమకారులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవసాని బాలచందర్,పోతగాని గోపాల్ గౌడ్,కక్కిరేణి హరీష్ రావు,వంగాల సంతోష్ గుప్తా,దర్శనాల సుధాకర్,పలుగుల అంజయ్య పటేల్ తదితరులు పాల్గొని సొంఢ్రి ధర్మపురికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..



**చెన్నూర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా భీమారం గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...భీమారం గ్రామానికి చెందిన పోటు తిరుపతిరెడ్డి (50),వృత్తి: వ్యవసాయం, బుధవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు .గ్రామం వెలుపల మంతమ్మ గుడి సమీపంలోని మామిడి తోటలో ఆయన మృతదేహం లభ్యమైంది.మృతుని భార్య పోటు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణలో తెలిసిన వివరాల ప్రకారం,తిరుపతిరెడ్డి గతంలో ఎరువుల దుకాణం నిర్వహించేవారు.ఆ వ్యాపారంలో అప్పులు ఏర్పడడంతో ఆయన కొంతకాలంగా మానసికంగా ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే ఆయన 22వ తేదీ తెల్లవారుజామున సుమారు 03:30గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి,పొలానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు భీమారం ఎస్ఐ ఎ.రాజేందర్ తెలిపారు.

# రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..





రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..
రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..
కాంగ్రెస్ మరిపెడ మండలం అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి
తాళ్ల ఊకల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**మరిపెడ,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** రైతు అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మరిపెడ మండలం అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళ ఊకల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చామంతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు.రైతులు దళారీల బారినపడి నష్టపోవద్దనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని,ఐకేపీ,పిఎసిఎస్ ఆధ్వ ర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లో ధాన్యం విక్రయించా లన్నారు.రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2,389, సాధారణ రకానికి రూ2.369 మద్దతు ధర లభిస్తుందన్నారు.అనంతరం చామంతి గ్రూప్ సభ్యులు పెండ్లి రఘువీర్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,ఏపీఎం అలివేలు మంగ,ఉపసర్పంచ్ మల్లయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపల్లి సురేందర్ రెడ్డి, ఏపిఎం అలివేలు మంగ,ఉపసర్పంచ్ బోర మల్లయ్య ,వార్డు సభ్యులు మట్టిపెల్లి వెంకటమల్లు, చామంతి గ్రూప్ సభ్యులు మామిళ్ళ ఉమా,బండి సుభద్ర,నందారపు జ్యోతి,రైతులు బానోత్ రెడ్యా,సోమయ్య, పుల్లయ్య, దుర్గయ్య, బద్రు,గణేష్ ,ప్రవీణ్,వెంకన్న,మామిళ్ళ వెంకన్న,ఎల్లయ్య గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





బిఆర్ఎస్ నాయకులు కాలేరు జై.నవీన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ):**హబ్సిగూడ మెయిన్ రోడ్ ఓల్డ్ పెట్రోల్ బంక్ సమీపంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎండల కాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు అధికమవుతాయని,అలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ చల్లని త్రాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ముఖ్యంగా రోజువారీ కూలీలు,ప్రయాణికులు ,వృద్ధులు,రోడ్డుపై వెళ్లే ప్రజలకు ఈ చలివేంద్రం ఉపశమనాన్ని కలిగిస్తుందని అన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన నీటిని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చలివేంద్రం ఏర్పాటు చేసిన కాలేరు జై నవీన్ మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్లో నాలుగు చోట్ల చలివేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సి.హెచ్.లక్ష్మీనారాయణ,రజిత రెడ్డి,మనోహర్, సంజయ్ జెన్,లింగ నాయక్,రవి నాయక్,కిషోర్ నాయక్, మొహమ్మద్ రహ్మాన్,కైసర్, నాని, రవి ప్రసాద్,మహేందర్,సందీప్,ఫైసల్ బాబు, మహేందర్ నాయక్,శృతి కుటుంబ సభ్యులు కాలేరు సురేందర్,కాలేరు ప్రణతి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం..

సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ
సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివనాయక్

**కారేపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని పాత శనగలగడ్డ గ్రామంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని పాత చన్నెగలగడ్డలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి. వారు మాట్లాడుతూ...భూమి,భుక్తి, ఈదేశ విముక్తి కోసం1969లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తగదింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్)ఆవిర్భవించిందన్నారు.ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు.లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు,గిరిజనులకు పంచిపెట్టామన్నారు.అనేక గ్రామాలు నిర్మించామన్నారు .ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు.ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నారన్నారు.దళితులు,ఆదివాసీలు, గిరిజనులు,మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారు.దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు,ధనిక వర్గాలకు,ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు.దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు. మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు.మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు.ఎన్నికల నాడు అనేక




ఉచిత వాగ్దానాలు,హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగం ఉందన్నారు.ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని దోపిడీని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు.ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చివేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాలన్నారు.దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు.నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ప్రజా సంఘ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి..
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని..
గుండెపుడి సర్పంచ్ లకావత్ రవికుమార్



**మరిపెడ,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లకావత్ రవికుమార్ అన్నారు.బుధవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం కృషి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ...రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు .రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.రైతులు తాలు,మట్టిపెల్లలు లేకుండా సరైన తేమ శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2389,సాధారణ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ఆధార్ లింక్ ఉన్న బ్యాంక్ ఖాతాలోనే డబ్బులు పడే అవకాశం ఉంటుందని,ప్రతి రైతు తమ బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం ఉప్పిరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ ఇన్చార్జి కార్యదర్శి రాజుద్దీన్,ఐకెపి ఇన్చార్జి సీసీ గుగులోతు చందులాల్,గ్రూప్ సభ్యులు ఓరా సైదమ్మ,బోడపట్ల విజయలక్ష్మి,ఏనుగుతల ఉమా,ఎడ్ల మంజుల గ్రామ రైతులు పులుసు చిరంజీవి,బోడపట్ల రవి,బోడపట్ల ఉపేందర్,ఏనుగుతల వెంకటరమణ,బోడపట్ల లింగన్న,గ్రామస్తులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు నాతరి స్వామి అభినందనలు..

దళిత రత్న అవార్డు అందుకున్న నాయకులను తెలంగాణ ప్రదేశ్ పార్టీ కమిటీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరిస్వామి



**బెల్లంపల్లి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** ఈ సమాజంలో దళిత,అణగారిన వర్గాలపై జరుగుతున్న అగ్రకుల దాడులు,పరువు హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు,బహిష్కరణలను నిరంతరం ఖండిస్తూ,అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి ఆత్మగౌరవం కోసం కృషి చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికపై ఈ అవార్డులు ప్రదానం చేయడం గర్వకారణమన్నారు. మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన గంగారపు రమేష్,అకునూరి రాజకుమార్, ఎనగందుల శివాజీ,అలాగే చాకేపల్లికి చెందిన గోగర్ల శేఖర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డు మీపై మరింత బాధ్యతను పెంచిందని, అణగారిన వర్గాల కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలని, భవిష్యత్తులో మరిన్ని గౌరవాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు రాజన్న మాతృ మూర్తికి కాంగ్రెస్ నేతల ఘన నివాళులు



**ఉప్పల్,ఏప్రిల్22(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు రాజన్న మాతృ మూర్తి కీర్తి శేషులు గుండు అనసూయ స్వర్గస్తుల య్యారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు.అనంతరం సాయి సుఖ విస్టా నుంచి మల్లాపూర్ వైకుంఠ ధామం వరకు జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.గుండు రాజన్న, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అంతిమ యాత్రలో మాజీ ఫ్లోర్ లీడర్,సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, నాయకులు బాబురావు, రాజు నాయక్,మురళీ ముదిరాజ్, మాలునాయక్, వాసునాయక్,సుమన్ నాయక్,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు





ఎంఈఓ రాథోడ్ రమేష్

**మందమర్రి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ స్పష్టం చేశారు.పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం కాన్వోకేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ హాజరై 5వ తరగతి పూర్తి చేసుకునిపై తరగతులకు వెళ్లుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అహర్నిశ కృషితో విద్యార్థులు సర్వతోముఖ అభివృద్ధిని సాధిస్తున్నారని ,ఫిల్టర్ బెడ్ పాఠశాల ఉపాధ్యాయుల సేవల వల్ల ఈ పాఠశాల రాష్ట్ర,దేశ స్థాయిలో గుర్తింపు పొందిందని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ పాఠశాల ముందంజలో ఉందని,తల్లిదండ్రుల సహకారం కూడా అభివృద్ధికి దోహదపడుతోందని అన్నారు. శాస్త్రీయ పద్ధతులు,ప్రత్యక్ష బోధన విధానాలతో విద్యార్థులకు వినూత్నంగా పాఠాలు బోధిస్తున్నారని వివరించారు. మండలంలోని అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ పాఠశాలలో చేరి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి .ముఖ్యంగా అంబేద్కర్ ఆశయాలపై ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాసచారి,ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి,భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి,చింతకింది లలిత,గుడివెనుక రవి,మంజుల,అమ్మ ఆదర్శం పాఠశాల చైర్మన్ దూలం అంజలి,బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు..

కొండబోయిన నాగేశ్వరరావు

కొనుగోలు కేంద్రాలు లేక రైతుల అవస్థలు

కల్లాలో రైతు పడికాపులు..

హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి- సీపీఐ(ఎం)



**కారేపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర,లు అన్నారు.బుధవారం కారేపల్లి మండలం మాదారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ(ఎం),రైతు సంఘం నాయకులు సందర్శించారు.రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు హమాలీలకు చెల్లిస్తున్న రేట్లు,కాంటాలు,లారీల కొరతపై ఆరాతీశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకుల మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 10వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినా ప్రభుత్వం కేవలం మారుమూల ఉన్న మాధారం ఒక కొనుగోలు కేంద్రాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందన్నారు. రేలకాయలపల్లి,చీమలపాడు ,తొడితలగూడెం, పోలంపల్లి, కమలాపురం రైతులు మాధారం కేంద్రాన్ని వచ్చి మొక్కజొన్న అమ్మకాలు సాగించటం అవస్థలతో కూడుకున్నదన్నారు.దీంతో ప్రయివేటు వ్యాపారస్తులకు అరకొర ధరకు అమ్ముకుంటూ ఆర్థికంగా తీవ్రనష్టపోతున్నారన్నారు.మొక్కజొన్న దిగుబడి 50క్వింటాళ్లు ఉండగా కేవలం 26క్వింటాళ్లు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గిరిజనేత ప్రాంతాలలో యధేచ్ఛగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతమైన కారేపల్లి మండలంలో కేవలం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయటం వివక్షతకు నిదర్శనమన్నారు.మారుమూల గ్రామాల నుండి మాదారం కేంద్రాన్ని మొక్కజొన్న తీసుకరావటం ఖర్చుతో కూడుకున్నదన్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో హమాలీ ఖర్చు రైతులే భరించాల్సి వస్తుందన్నారు.హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు.లారీ మాముళ్ల పేరుతోబస్తాకు రూ.5 ఇవ్వాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారన్నారు.లారీ దిగుమతికి వారం రోజులు పడుతుందని వెయిటింగ్ ఖర్చుల కోసం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.గోదాంల వద్ద కూడా వసూళ్ల పర్వం సాగుతుందని ఇది అంతా రైతులే భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఖర్చులు అన్ని చూచుకుంటే ప్రయివేటే నయమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.రైతుకు ఎలాంటి ఖర్చులు లేకుండా మొక్కజొన్న ధాన్యంను ప్రభుత్వం తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపే పోరాటాలకు మద్దతు ఇవ్వాలని రైతులను కోరారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొక్కజొన్న రైతుల ఇబ్బంది, అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రాధాన్యత గురించి కొనుగోలు కేంద్ర వద్ద నుండి రైతుల సమక్షంలో సీపీఐ(ఎం) నాయకులు ఫోన్ ద్వారా వివరించారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే అదనపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని సీఈవో బొల్లు హనుమంతరావుకు సూచించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం,వజ్జా రామారావ, నాయకులకు తుమ్మోజు రామ్మూర్తి,పాపినేని నాగేశ్వరరావు,పొట్లకాయల రమేష్,జడల నాగేశ్వరరావు,రజిని,కిలారి అప్పారావు,బానోత్ సీతారాములు, ధర్మసోత్ అశోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం..

ఎస్ఐ హైమ




**మంచిర్యాల,ఏప్రిల్22(సూర్యరేఖ)** పాఠశాల విద్యార్థుల భద్రత,మహిళల రక్షణలో షీటీమ్స్ పాత్రపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు మంచిర్యాల పట్టణంలోని కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జనగణన శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు ఈ అవగాహన సదస్సు చేపట్టారు.ఈ సందర్భంగా షీటీమ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ...విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు. వేధింపులకు గురైన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చిన్నారులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.సోషల్ మీడియా వినియోగం,ఆన్‌లైన్ వేధింపులు,సైబర్ నేరాల నుంచి విద్యార్థులను ఎలా రక్షించాలో వివరించారు.ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులు గోల్డెన్ అవర్‌లోపు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.బాలల హక్కులు,పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు కనీస అవగాహన అవసరమని పేర్కొన్నారు.విద్యార్థినులు,మహిళల భద్రత కోసం ం-ాఘటవ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాలని సూచించారు.పని ప్రదేశాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100లేదా 112కు,అలాగే రామగుండం షీటీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అధికారి సంపత్ కుమార్, జనగణన శిక్షకులు హరిప్రసాద్,మధుబాబు, మంచిర్యాల జిల్లా షీటీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ హైమ, కానిస్టేబుల్ సతీష్,మహిళా కానిస్టేబుల్ శ్రీలతతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన బోరు మోటార్లను ఆన్ చేసిన..

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం,ఏప్రిల్22(సూర్యరేఖ)**కొల్చారం మండల కేంద్రంలో ఒకటో వార్డు,ఐదవ వార్డులలో నీటి సమస్య నివారణ కోసం నూతనంగా రెండు బోరుబావులం తవ్వించి వాటిలో సింగల్ ఫేస్ మోటర్లు పెట్టిన సందర్భంగా బుధవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ దేవనగారి శేఖర్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి మోటార్లను స్విచ్ ఆన్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ,ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, అంసానిపల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్, జలాల్పూర్ సర్పంచ్ దేవ్ సింగ్,ఉపసర్పంచ్ వెంకట నర్సింలు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఏల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, రంగంపేటగ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, వసంతం,ఉపసర్పంచ్ సుధాకర్,అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్ పాషా,కొల్చారం గ్రామశాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం,వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కొల్చారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్



**దామరగిద్ద,ఏప్రిల్22(సూర్యరేఖ):**నారాయణపేట్ జిల్లా దామర్ గిద్ద మండలం బాపన్ పల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ ప్రారంభం చేశారు.ప్రభుత్వం కల్పించిన సదుపాయన్ని వినియోగించుకోవాలని గవినోళ్ల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో దామర్ గిద్ద మాజీ సింగల్ విండో అధ్యక్షులు పుట్టి ఇదప్ప,దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ బొడ్డు నర్సిములు,ఉప సర్పంచ్ అంజి,ఐకేపీ ఏపీఎం సీసీలు,వీఓఏలు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే ముగ్గురు అధికారుల అరెస్ట్...

## లంచగొండి వ్యవస్థపై ఏసీబీ గట్టి దెబ్బ

## మహిళా సీఐ, ఎస్సై, ఆర్డీవో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి అవినీతికి చెక్



**దామరగిద్ద,ఏప్రిల్22(సూర్యరేఖ):**తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉక్కుపాదం మోపుతోంది.ప్రజల సేవ కోసం నియమితులైన కొందరు అధికారులు లంచాల కోసం చేతులు చాచడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా మంగళవారం ఒక్కరోజే ముగ్గురు అధికారులు వికారాబాద్ జిల్లాలో ఇద్దరు మహిళా పోలీస్ అధికారులు,నారాయణపేటలో ఒక ఆర్డీవో లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వరకట్న కేసులో బెయిల్ కోసం లంచం డిమాండ్... వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ సరోజ,ఎస్సై రాణి ఒక వరకట్న వేధింపుల కేసులో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ.60 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.తాండూరుకు చెందిన ఇర్షాద్ అనే వ్యక్తి నుంచి ముందుగా రూ.20 వేల తీసుకున్న వారు, మిగిలిన డబ్బు కోసం పదేపదే ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం బాధితుడి నుంచి మిగిలిన రూ.20 వేల తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నారు.ఈ ఘటనతో పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనపై మరోసారి చర్చ మొదలైంది. జనన ధ్రువీకరణ పత్రాల కోసం ఆర్డీవో లంచం... ఇదే రోజు నారాయణపేట జిల్లాలో కూడా ఒక కీలక అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు.ఊట్కూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఐదు జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నాడు.అయితే పది నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా పని జరగకపోవడంతో,చివరకు ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.25 వేల లంచం ఇవ్వాల్సి వచ్చింది.బాధితుడు ఇచ్చిన సమాచారంతో ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలోని బృందం కార్యాలయంలోనే ఆర్డీవో రాంచందర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది.నెల రోజుల్లో 8 మంది పోలీసుల అరెస్ట్.. ఇటీవలి కాలంలో అవినీతి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గత నెల రోజుల వ్యవధిలోనే ఏసీబీకి పట్టుబడిన పోలీసుల సంఖ్య 8కి చేరడం ఆందోళన కలిగిస్తోంది.సిరిసిల్ల,నిర్మల్,నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు హైదరాబాద్ విమానాశ్రయంలో కూడా అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ వరుస అరెస్టులు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి.అవినీతి చేసిన వారెవ్వరైనా తప్పించుకోలేరు.ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే,చట్టం వారి పక్షాన నిలుస్తుందని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి.ప్రభుత్వ సేవలు ప్రజల హక్కు,లంచం కాదు అనే భావన సమాజంలో బలపడాల్సిన అవసరం ఉంది.ప్రజల నమ్మకాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత.అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు కొనసాగితేనే పారదర్శక పాలన సాధ్యమవుతుంది.

# మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం..







**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** మల్లికార్జున ఖర్గే భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.అందుకు నిరసనగా దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని కాటేదాన్ సర్కిల్ వద్ద బీజేపీ డివిజన్ మైలార్ దేవ్ పల్లి అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి మాటలు మానుకోవాలని,దిగజారుడు రాజకీయాలకు కాంగ్రెస్ పెట్టింది పేరని వ్యాఖ్యానించారు .ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులు ఇలాంటి వ్యాఖ్యాలను మానుకోవాలని,లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,జిల్లా ఐటి ఇంచార్జ్ వెంకట్రమణ గుప్తా,రావుల భాస్కర్,నవారు మురళీధర్ రెడ్డి,వై.నర్సురెడ్డి,గూడూరి అంజి, కొండల్,జే.ప్రేమ్,గణేష్,వేణు,శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

# వారం రోజుల్లో పెళ్లి..
# బావిలో శవమై తేలిన పెళ్లికూతురు





**మరిపెడ,ఏప్రిల్22(సూర్యరేఖ):** వారిద్దరూ ప్రేమించుకున్నారు..పెళ్లి కోసం ఇరు కుటుంబాలతో పోరాడి ఆత్మహత్యాయత్నం చేసి చివరకు పెద్దలను ఒప్పించారు..ఇద్దరి కుటుంబాలు ఒప్పుకొని ఈనెల 29వ తారీఖున పెళ్లి ముహూర్తం ఖరారు చేశారు.ఇంతలోనే ఇంట్లో విషాదం..మరో వారం రోజుల్లో పెళ్లి ఉందనగా తండా సమీపంలో ఓ వ్యవసాయ క్షేత్రంలోని బావిలో అనుమానాస్పద స్థితిలో యువతి శవమైంది.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఇటుకల గడ్డతండాలో బుధవారం జరిగింది .బంధువులు ,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటుకలగడ్డ తండాకు చెందిన భూక్య వెంకన్న వినోదల కుమార్తె భూక్య సంగీత (20),కొత్త తండాకు చెందిన అజ్మీరా గోవిందు కుమారుడు అజ్మీర అరవింద్ రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు.ఈ విషయమై తల్లిదండ్రులను ఒప్పించేందుకు గతంలో సంగీత పురుగుల మందు కూడా తాగి ఆత్మహత్యాయత్నం చేసింది.దీంతో చేసేది లేక పెద్దలు పెళ్లికి అంగీకరించి ఈ నెల 29వ తేదీన ముహూర్తం ఖరారు చేశారు.కాగా మంగళవారం సాయంత్రం ప్రియుడి ఇంట్లో ఓ శుభకార్యముండగా సంగీత కుటుంబాన్ని ఆహ్వానించారు.ఈ క్రమంలోనే వారు గోవింద్ ఇంటికి వెళ్ళగా..ప్రియుడు అరవింద్ యువతి వద్దకు వచ్చి తీసుకుని వెళ్ళినట్లుగా తెలుస్తోంది.అనంతరం సంగీత బుధవారం ఉదయం ఇటుకలగడ్డ తండా సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పడి చనిపోయినట్లుగా స్థానికులు తెలిపారు.ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ జరుపుతున్నారు.

## డ్రైనేజీ బయట ఉన్న తోపుడు బండ్లు,రేకులు సీట్లు తొలగించుకుంటే,కఠిన చర్యలు..

మున్సిపాలిటీ నిబంధనలో హద్దు దాటితే ఎంతటి వారైనా సహించేది లేదు, మున్సిపల్ సిబ్బంది



**ఖమ్మం,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**కల్లూరు మునిసిపాలిటీలో ప్రధాన రహదారి వెంట డ్రైన్ దాటి రోడ్డు మీదికి ఏర్పాటు చేసిన రేకుల షేడ్స్, తోపుడు బండ్లు,ప్రచార బోర్డ్,లను తొలగించి పాదాచారులకు నడవడానికి ఇబ్బంది కలగకుండా చూడాలని దుకాణ యజములకు కల్లూరు టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు 200మంది షాప్ యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది.నోటీస్ అందిన 7 రోజుల్లో స్వయంగా ఆక్రమణలను తొలగించుకొని ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ మేనేజర్ నాగేశ్వర్ రావు తెలిపారు.అలాగే ప్రకటనల బోర్డులకు అనుమతి తీసుకోవాలని లేని యెడల మున్సిపాల్టీ సిబ్బందిచే వాటిని తొలగించి ఫైన్ వెయ్యటంతో పాడు మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన పలువురు యువకులు




**నారాయణపేట,ఏప్రిల్22(సూర్యరేఖ):**నారాయణపేట్ జిల్లా నారాయణపేట్ మండలంలోని అప్పక్ పల్లి గ్రామంలో తెలంగాణ జాగృతి పార్టీలోకి యువకులు చేరారు.గ్రామస్తులు కావాలి రాజు ఆధ్వర్యంలో వార్డ్ మెంబెర్ వెంకటేష్ తో పాటు యువకులు గ్రామస్తులు కవిత ఆధ్వర్యంలో రాబోయే పార్టీలో చేరారు.వీరందరిని కండువా కప్పి పార్టీలోకి సాధారంగా జాగృతి పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ స్వాగతం పలికారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. అప్పంపల్లి గ్రామంలో జాగృతి పార్టీని బలోపేతం చేయాలి,అదే విధంగా ఈ నెల 25 న ఏర్పాటు చేసే పార్టీ ఆవిర్భావ సభకు ఈ గ్రామం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని చెప్పారు.అదే విధంగా కవిత ఆధ్వర్యంలో వచ్చే పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తుందని,ముఖ్యంగా నారాయణపేట్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ప్రజల సమస్యలపై జాగృతి పార్టీ పోరాటం చేస్తుందన్నారు.పార్టీలోకి వచ్చిన అందరికి శుభాకాంక్షలు,ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అప్పంపల్లి గ్రామ జాగృతి నాయకులు కావాలి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిపై ఖర్గే అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం:

వెంటనే క్షమాపణ చెప్పాలి

– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ డిమాండ్



**ఉప్పల్,ఏప్రిల్22 (సూర్యరేఖ)** :దేశ ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత దౌర్భాగ్యకరమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.?ప్రజాస్వామ్య దేశంలో ఒక ఉన్నతమైన పదవిలో ఉన్న వ్యక్తిని ,కోట్లాది మంది ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన ప్రధానిని 'టెర్రరిస్ట్' అనడం ఖర్గే అజ్ఞానానికి,కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు.?ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ..?ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్న తరుణంలో మన దేశ ప్రధానిపై ఇలాంటి నీచమైన పదజాలాన్ని ఉపయోగించడం దేశ ప్రతిష్టను భంగపరచడమేనని అన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి విమర్శలకు దిగుతున్నారు.గతంలో కూడా అనేకమంది కాంగ్రెస్ నేతలు ప్రధానిపై వ్యక్తిగత దూషణలు చేసి ప్రజల ఆగ్రహానికి గురయ్యారు.మల్లికార్జున ఖర్గే తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని,దేశ ప్రజలకు మరియు ప్రధానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని ,కానీ అవి హుందాగా ఉండాలని,ఉగ్రవాదం వంటి తీవ్రమైన పదాలను ప్రధానిపై వాడటం ద్వారా కాంగ్రెస్ తన స్థాయిని తగ్గించుకుందని గోపాల్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఖర్గే తక్షణమే ప్రధాని మోడీకి క్షమాపణ చెప్పాలి..

ఖర్గే వ్యాఖ్యలు..ప్రజలను అవమానించడమే

రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ వై.శ్రీధర్





**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** ప్రధాన మంత్రిని టెర్రరిస్టుగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనాయకులు మల్లికార్జున ఖర్గే తక్షణమే క్షమాపణ చెప్పాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ వై.శ్రీధర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన బుధవారం ఉప్పర్ పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ...మల్లికార్జున ఖర్గే.. ప్రధాని మోదీపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు.మోదీని ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని ఖర్గే గుర్తుపెట్టుకుని ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. ప్రధానిపై పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలు పూర్తిగా అవమానకరమని వై.శ్రీధర్ అన్నారు.'ప్రధానిని 'టెర్రరిస్ట్' అని సంబోధించడం అవమానకరం. ఇలాంటి భాష ప్రజల తీర్పును అవమానపరుస్తుంది' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రధాని మోదీపై ఖర్గే వ్యాఖ్యలు అనుచితమైనవని,ఆమోదయోగ్యం కానివని అన్నారు.ఖర్గే,ఎంకే స్టాలిన్, రాహుల్‌గాంధీ దేశప్రజలకు క్షమాపణ చెప్పాలని వై.శ్రీధర్ డిమాండ్ చేశారు.ఏఐడీఎంకే మద్దతు బిజెపికి ఎందుకు ఇస్తుందని ప్రశ్నించారు.దక్షిణ భారతదేశానికి నరేంద్రమోడీ ఎటువంటి సహాయం చేయలేదని,మరి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు.బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ జిల్లా ఇన్చార్జి బాల్ రెడ్డి,మహిళా మోర్చా వనితరెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షుడు బాబురావు,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,రజనీకాంత్ గుప్తా,తిరుమలేష్,ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి,పవన్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,సరిత రెడ్డి,అంబికా,రాకేష్ గౌడ్,పద్మావతి, జంగయ్య,జ్ఞానేశ్వర్,ప్రకాష్ రెడ్డి,స్వామి,విజయ్ యాదవ్,భూపాల్ ముదిరాజ్, ప్రవీణ్,బాల సాయి,నరేందర్,నాయకులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమంలో ప్రభుత్వ విప్

**నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని హై స్కూల్ నందు " వరల్డ్ ఎర్త్ డే " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ నుండి మెయిన్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , పర్యావరణం పరిరక్షణ కోసం చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరానికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత - శ్రీనివాస్, విద్యార్థులు అధికారులు మరియు తదితరులు పర్యావరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్.**

**హుస్నాబాద్ :** రాష్ట్రం వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్న సందర్భంలో హుస్నాబాద్ ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె దీక్షా శిబిరంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్ పాల్గొని పూర్తి మద్దతును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చలు జరిపి పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీ కార్పొరేషన్ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని, అందులో పని చేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్లు న్యాయ పరమైనవని అదేవిధంగా ధర్మ బద్ధమైనవని, అవేమీ గొంతెమ్మ కోరికలు కావని అన్నారు ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులకు ఉన్నటువంటి ఇబ్బందుల్ని ఎందుకు పరిష్కరించలేకపోతుందని ప్రశ్నించారు.. త్వరితగతిన ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు చేసి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపజేసి ప్రజా రవాణా పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేనిపక్షంలో ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఎల్లన్న, ఐలేష్, ప్రవీణ్, భిక్షు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**పౌష్టికాహారం,పాఠ్యపుస్తకాలను అందజేసిన మంత్రి సీతక్క**

ములుగు : ములుగు జిల్లా మంగపేట గ్రామ పరిధిలోని శాంతినగర్ గుత్తి కోయగుంపులోని అంగన్వాడీ చిన్నారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి,సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి అదనపు జత ఏకరూప దుస్తులను,మూడేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం 'బాలామృతం', ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలను పనిచేసే ప్రదేశాలకు తీసుకెళ్లవద్దని సూచించారు. గుత్తి కోయ ఆవాసంలోని పిల్లలు సక్రమంగా అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతూ ఆటపాటలతో కూడిన ప్రీ-ప్రైమరీ విద్యను అభ్యసించాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య ప్రభుత్వం అందిస్తుందని,

## తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేయాలి..

మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి





**మరిపెడ,ఏప్రిల్22(సూర్యరేఖ):** గ్రామాలలో తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ఈజీఎస్ పనుల పురోగతి,ఎన్ఎంఎంఎస్ వినియోగం,మస్టర్ రోల్స్‌పై సంతకాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేయాలని,ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి లేని లబ్ధిదారుల నుండి అన్‌విల్లింగ్ లేఖలు సేకరించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ వ్యయాలు,పనుల అమలు విధానం ,మెజర్‌మెంట్ బుక్స్ నిర్వహణ,బాధ్యతల స్వీకరణ వంటి అంశాలపై కూడా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.మండలంలో తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని,పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని,నర్సరీల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీఓ సోమ్లాల్,ఏపీవో భీమ్లా నాయక్,పిఆర్ ఏఈ అజయ్,హౌసింగ్ ఏఈలు ఉష కీర్తి,గోపి,ఈసీ నెహ్రూ కార్యదర్శులు,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో ధర్మం గెలిచింది..

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ

హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి కుతంత్రాలు,కుట్రలు హైకోర్టు తీర్పుతో పటాపంచలమ య్యాయ న్నారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ సర్కార్‌కు చెంపపెట్టు లాంటిది అన్నారు,కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్టేనని ఆయన పేర్కొన్నారు.కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ఘోష్ కమిటీ నివేదిక బోగస్ అని తేలింది అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి నిరాధార ఆరోపణలుతో బురద జల్లడం మానుకోవాలన్నారు, సూర్యుడిపై మట్టి పోస్తే అది వారిపైనే పడుతుందన్న విషయం తెలియక కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని ఎస్. వెంకటేష్ విమర్శించారు .న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్,బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు.ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని,గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు.ఇప్పటికైనా కేసీఆర్‌ను తిట్టడం మానుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు,

## హిందూ సమ్మేళన కరపత్రం విడుదల






**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** ప్రేమావతిపేట్ లోని శివాజీ పార్కులో ఇటీవల హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విడుదల చేశారు.అనంతరం ప్రచారాన్ని మొదలు పెట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా బస్తీలో ఉన్న ప్రతి హిందూ కుటుంబాన్ని భాగస్వామ్యం చేసి ఆహ్వానించాలని తీర్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ... హిందువులు అందరూ,కులాలకు,వర్ణాలకు, వర్గాలకు, అతీతంగా, పిల్లలు పెద్దలు మాతృమూర్తులు కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.హిందూ సమ్మేళనం అనేది హిందూ ఐక్యతకు నిదర్శనమని వారు తెలిపారు.కావున వందలాదిమంది హిందువులు ఈ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ పుస్తకాల మురళి,సుబ్బారావు,జనరల్ సెక్రటరీ ఉమేష్ చవాన్,ట్రెసరర్ సత్యనారాయణ రెడ్డి,ఈశ్వర్,పెద్ది చక్రధర్,చంద్రశేఖర్,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పురోగతి ప్రణాళిక కార్యక్రమం..

-యాచకుల సర్వే నివేదిక





**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** ప్రజాపాలన పురోగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ జంక్షన్ వద్ద గ్రేస్ ఎన్జీఓ ఆధ్వర్యంలో యాచకులు,షెల్టర్ లెస్ వ్యక్తుల సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు,లాఅండ్ ఆర్డర్ పోలీసులు,యూసీడీ సిబ్బంది కలిసి పాల్గొన్నారు.సర్వేలో మొత్తం 8మందిని గుర్తించి షెల్టర్ హోంకు తరలించారు.మిగతా వ్యక్తులను వారి స్వస్థలాలకు పంపించే చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ అధ్యక్షులు సదాలక్ష్మి,డీఓ స్వాతి,సీఓ లక్ష్మణ్,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ సీఐ,వెంకటేష్ (కేర్ టేకర్)తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయుల సంక్షేమానికి,యాచకత్వ నిర్మూలనకు కీలకమైన చర్యలు చేపట్టారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**రాజాపేట :** రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ పార్వతి ముందుగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తమ అంగన్వాడి కేంద్రం లో ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు ఏ విధంగా ఆటపాటల ద్వారా విద్యను అందించటం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి పౌష్టికాహారాన్ని అందజేయడం, అలాగే ప్రతి నెల బరువు ఎత్తును సరి చూసుకుంటూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని ఇస్తూ తల్లులకు తగిన సలహాలు సూచనలు అందజేస్తూ, గర్భిణీ బాలింతలకు తగిన పౌష్టికాహారాన్ని ఇస్తూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండో శనివారం రోజున ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ సేవలను అందిస్తున్నామని తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్లే స్కూల్ విద్యను పూర్తి చేసుకుని వచ్చే సంవత్సరానికి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లలు యొక్క ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరిస్తూ వారికి అందజేశారు. అదేవిధంగా ఈ సేవలన్నీ ఆన్లైన్ లో ఏవిధంగా పొందుపరుస్తున్నామో తల్లులకు వివరించారు. కార్యక్రమంలో తల్లులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పంపించిన తర్వాత మా పిల్లలు అన్ని ఆటలలో పాటల్లో చురుగ్గా ఉంటున్నారని అంగన్వాడీ కేంద్రానికి పంపించడం తమకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులుఎర్రగోకుల సంతోష, దుబ్బాసి వెన్నెల, పొలిమేర ప్రభావతి, కొత్త భానుప్రియ, పెద్దోళ్ల సరిత, మేకల పవిత్ర, మామిడి మల్లీశ్వరి ఆయమ్మ కోయ విజయ చిన్నారులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,